

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
బుధవారం 30 ఏప్రిల్ 2025 12 పేజీలు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో
# లబ్ధిదారుల్లో అయోమయం...



- మొదట ఒక లెక్క... ఇప్పుడు ఒక లెక్క
- ఇంటి నిర్మాణ విస్తీర్ణంపై లబ్ధిదారుల్లో లేని క్లారిటీ
- 600 చదరపు అడుగులు మించకూడదంటున్న అధికారులు
- ఇప్పటికే మించి కట్టిన కొందరు లబ్ధిదారులు
- మొదటి విడత లక్ష రూపాయలు ఆపేసిన అధికారులు
- నిబంధనలు విధించడంపై లబ్ధిదారుల్లో ఆందోళన

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా పేదలు చేపట్టిన ఇంటి నిర్మాణ విస్తీర్ణంపై ఆయా లబ్ధిదారుల్లో అయోమయం నెలకొంది. 400- 600 చదరపు అడుగుల పరిమితిని కొందరు అతిక్రమించడంతో మొదటి విడత బిల్లుల విడుదల నిలిచిపోయింది. గతంలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా ఇప్పుడు నిబంధనలు విధించడంపై లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. అయితే, 600 చదరపు అడుగులు దాటితే బీపీఎల్ పరిధి దాటుతారని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపే ఇళ్లను నిర్మించాలని షరతు విధించడంతో ఈ పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో మొదటి విడతగా 70,122 ఇళ్లకు అనుమతులు ఇవ్వగా.. 2,830 మంది లబ్ధిదారులు ఇప్పటికే పునాది పనులు పూర్తి చేశారు. అయితే వీరిలో దాదాపు 280 మంది 600 చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణాలు చేపట్టారని అధికారులు గుర్తించారు.దీంతో వారికి మొదటి విడత బిల్లు రూ.లక్షను విడుదల చేయడానికి అధికారులు నిరాకరించారు.

2లో

## పకడ్బందీగా, పారదర్శకంగా
# భూ భారతి చట్టం అమలు

- రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదు
- గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తాం
- సజావుగా ధాన్యం కొనుగోళ్లు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సూర్య చిగురు మామిడి

భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా అమలు చేస్తామని, రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదని, గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను అలోపేతం చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. చిగురు మామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన భూభారతి అవగా హన సదస్సులకు మంత్రి హాజరయ్యారు. మొదటగా సైదా పూర్ మండల కేంద్రంలో విశాల సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని, కళ్యాణ మంటపాన్ని (మిగతా 2లో)





## బిజెపి పాలనలో ప్రమాదంలో
# రాజ్యాంగ వ్యవస్థలు

-ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్
- త్యాగాలకు, సేవలకు ప్రతిరూపం కాంగ్రెస్ పార్టీ

2లో

సూర్య రాజన్న సిరిసిల్ల





# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి



- నూతన చట్టంతో రైతులకు మేలు
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సూర్య పెగడపల్లి

ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు భూభారతి చట్టంతో పరిష్కారం అవుతాయని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ (మిగతా 2లో)

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారుల్లో అయోమయం...

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం పునాదిలో మార్పులు చేసుకుంటేనే బిల్లులు చెల్లిస్తా మని స్పష్టం చేశారు. దీనిపై లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సొంత స్థలాలు ఉన్నవారు తమకు నచ్చిన విస్తీర్ణంలో ఇళ్లు నిర్మించుకోవచ్చని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని ప్రభుత్వం అనేక సందర్భాల్లో చెప్పిందని వారు గుర్తు చేస్తున్నారు. అంతేకాకుండా, మోడల్ ఇళ్లను అందుబాటులో ఉంచి ఎలాంటి నిబంధనలు ఉండవని తెలిపిందం టున్నారు.ఇప్పుడు హఠాత్తుగా 400 నుంచి 600 చదరపు అడుగుల మధ్యలోనే నిర్మించాలని చెప్పడం సరికాదని అంటు న్నారు.



ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షలతో పాటు అదనంగా తాము కూడా డబ్బులు ఖర్చు చేసుకుంటున్నామని, ఇప్పుడు నిబంధనలు విధిస్తే ఎలా అని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. అయితే 600 చదరపు అడుగులు దాటితే బీపీఎల్ పరిధిలోకి రారని అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి పేదల ఇళ్లను 400 చదరపు అడుగుల్లోనే నిర్మించాలని.. ప్రభుత్వం అదనంగా 200 చదరపు అడుగులకు పెంచిందని గృహ నిర్మాణ శాఖ పేర్కొంటోంది. ఈ మేరకు ఇండ్ల నిర్మాణాలు చేపడితేనే బిల్లులు వస్తాయని క్లారిటీ ఇచ్చారు.ఇక మే 5వ తేదీలోపు ఇందిరమ్మ ఇళ్ల రెండో జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. ఈ మేరకు ఇంటి నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల లోపు ఉండాలనే నిబంధనను విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా యంత్రాంగాలకు గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమ ఇంటి నిర్మాణాలను చేపట్టాలని అధికారులు సూచిస్తున్నారు.

# పకడ్బందీగా, పారదర్శకంగా భూ భారతి చట్టం అమలు

*(మొదటి పేజీ తరువాయి)*

మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం ఇదే మండపంలో ఏర్పాటు చేసిన భూభారతి నూతన రెవిన్యూ చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భూమి ఒక గౌరవంగా భావించే రైతుకు ధరణి వచ్చిన తర్వాత మనశ్శాంతి లేకుండా పోయిందని అన్నారు. ధరణి తెచ్చిన భూ వివాదాల కారణంగా రైతుల ఆవేదన, ఆక్రోశం తహసిల్దార్ పై దాడి చేసే వరకు వెళ్లిందని అన్నారు. ధరణి వ్యవస్థ వల్ల రైతు తన భూమిని తాను అమ్ముకునే పరిస్థితి లేదని అన్నారు. అధికారులను గత ప్రభుత్వం దొంగలుగా చిత్రీకరించి రాత్రికి రాత్రి వందల ఎకరాల భూములను వారి పేరు పైకి బదిలాయించుకున్నారని తెలిపారు. 30 సంవత్సరాల కింద ఉన్న భూములు విక్రయించి వెళ్లిపోయిన వారి పేర్లు ధరణిలో వచ్చాయని, దీనివల్ల అసలైన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని సంకల్పంతో, భవిష్యత్తులో ఎలాంటి భూ సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం భూ భారతి నూతన రెవిన్యూ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని తెలిపారు. జూన్ 2 నుండి ఈ చట్టం ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ చట్టం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి భూమికి భూధార్ సంఖ్య కేటాయిస్తామని తెలిపారు. భూమికు సంబంధించిన రికార్డులన్నీ ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న రికార్డు చేయడం జరుగుతుందని వెల్లడించారు. చెప్పిన పని చేయలేదని సాకుతో వీఆర్ఓ వ్యవస్థను రద్దు చేశారని, భూముల హక్కులను కాపాడేందుకు గ్రామీణ రెవిన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తామని తెలిపారు. భూభారతి చట్టాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు. తెలంగాణలో రైతులకు చెందిన ప్రతి భూ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం లో తాగు, తాగునీటి అవసరాలు పూర్తిగా పరిష్కరిస్తామని అన్నారు. సహకార పరపతి సంఘాలు సమర్థవంతంగా పనిచేస్తూ రైతు సమస్యలను పరిష్కరించాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా అధికారాల వికేంద్రీకరణ జరిగిందని, అధికారుల బాధ్యత జవాబుదారితనం పెరిగిందని తెలిపారు. గ్రామ పరిపాలన అధికారాల వ్యవస్థ బలోపేతం కానుందని అన్నారు. సాదా బైనామాతో సాగు చేసుకుంటున్న వారికి భూభారతిలో న్యాయం జరగనుందని తెలిపారు. ధరణిలో నియమ నిబంధనలు లేకపోవడంతో అధికారులకు, ప్రజలకు మధ్య వాగ్వాదాలు చోటు చేసుకున్నాయని తెలిపారు. భూభారతి ద్వారా స్పష్టమైన నియమాలను ప్రభుత్వ రూపొందించిందని, భూ వివాదాల పరిష్కారానికి ఈ చట్టంలో అన్ని వివరాలు పొందుపరిచారని తెలిపారు. అనువంశికంగా వచ్చే భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, విచారించి వివాదాలకు తావు లేకుండా వారసత్వం హక్కు కల్పిస్తారని తెలిపారు. రెండంచెల అప్పీలు వ్యవస్థ ఉండడం వల్ల రైతుకు న్యాయం జరగకపోతే ఉన్నతాధికారులను ఆశ్రయించవచ్చని తెలిపారు. కోర్టులకు వెళ్ళవలసిన అవసరం ఉండదని అన్నారు. ఆరు నెలల కింద ప్రభుత్వం తహసిల్దార్, ఆర్డీవోలకు అధికారాలు ఇవ్వడం ద్వారా జిల్లాలోని 9 వేలకు పైగా భూ సమస్యల దరఖాస్తులు పరిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, సహకార సంఘం చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సుధాకర్, డీసీఓ రామానుజాచార్య, డీఏవో భాగ్యలక్ష్మి, తహసిల్దార్లు రమేష్, మంజుల, ఎంపిడీవో యాదగిరి పాల్గొన్నారు.

# బిజెపి పాలనలో ప్రమాదంలో రాజ్యాంగ వ్యవస్థలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

కేంద్రంలో బిజెపి పరిపాలనతో రాజ్యాంగ వ్యవస్థలన్నీ ప్రమాదంలో పడ్డాయని ఏఐసీసీ సెక్రటరీ, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు విశ్వనాథన్ పెరుమాళ్ ఆరోపిం చారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన పాదయాత్రలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలతో కలిసి విశ్వనాథన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబే ద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. అనం తరం జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సిరిసిల్ల నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐసీసీ సెక్రెటరీ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాజ్యాంగ వ్యవస్థను నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని, అందుకే రాజ్యాంగ వ్యవస్థలను రక్షించేందుకు జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్ట మ న్నారు. భారతదేశ ప్రజలంతా సంఘటితమై రాజ్యాంగ వ్యవస్థలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందన్న ఆయన, త్వరలోనే పార్టీ నూతన కమిటీలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. పీసీసీ అబ్జర్వర్లు అందించిన రిపోర్టు ఆధారంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ రెండు పార్టీలు దేశ, రాష్ట్ర సంపదను దోచుకు న్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ త్యాగాలకు, సేవకు ప్రతిరూపం అన్న ఆయన, దేశానికి స్వతంత్రాన్ని తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని వెల్లడించారు. మేనిఫెస్టోలో లేకున్నా రాష్ట్రంలోని 80 శాతం మంది పేద ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్నామని, ఈ పథకంతో పేదలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. బియ్యాన్ని ఇస్తుంది కేంద్రమే అంటూ వ్యాఖ్యానిస్తున్న బిజెపి నాయకులు,తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సన్న బియ్యం ఎందుకు ఇవ్వడం లేదంటూ ప్రశ్నించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజ కవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, గ్రంథా లయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, పిసిసి కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ అధ్యక్షు రాలు వెలుమల స్వరూప రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాముని వనిత తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి

*(మొదటి పేజీ తరువాయి)*

కుమార్ పేర్కొన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం భూభారతి ఆర్ వో ఆర్ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించగా ప్రభుత్వ వి ప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ బి సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు రైతులకు మేలు చేసే ఆలోచనతో భూముల రక్షణ కల్పించడానికి భూ భారతి పోర్టల్‌ను ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ చట్టంతో రైతాంగానికి చాలా మేలు జరుగుతుందని,గత ప్రభుత్వ పాలకులు అనాలోచితంగా తెచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైందని, రాజకీయ నాయకులు, మేధావులు, రైతు సంఘం నాయకులతో చర్చించి, మెరుగైన ఆర్ఓఆర్ చట్టాన్ని, ముఖ్యమంత్రి రూపొందించారని, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ఈ చట్టం వర్తిస్తుందని అన్నారు. రైతులందరికీ ఈ నూతన చట్టం ద్వారా మేలు చేకూరుతుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ అవకాశాన్ని రైతు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

**అభ్యంతరాలు ఉంటే నేరుగా అధికారులను అప్పీల్ చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టంతో ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించిందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు. ఈ చట్టం ద్వారా పొరపాట్లు సవరణ అవకాశం ఉందని, మ్యుటేషన్ దరఖాస్తులు త్వరగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. భూ రికార్డుల్లో ఏదైనా అభ్యంతరాలు ఉంటే నేరుగా ఆర్డీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేసుకొని సమస్య పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో పులి మధుసూదన్ , తహసిల్దార్ బి రవీందర్ నాయక్, ఎంపీడీవో ఏ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల ధర్నాలో హుజురాబాద్ నాయకులు

**సూర్య, హుజురాబాద్**



చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న పెన్షనర్ల సమస్యను పరిష్కరించాలంటూ మంగళవారం హైదరాబాదు ఇందిరాపార్కు వద్ద జరిగిన మహా ధర్నాకు హుజురాబాద్ కు చెందిన తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నాయకులు తరలి వెళ్లారు. ఈ ధర్నాలో జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయడము సరైనటువంటి విధానం కాదని అన్నారు. పెండింగ్ లో ఉన్నటువంటి ఐదు డిఏ లను వెంటనే విడుదల చేస్తూ నూతన పిఆర్సిని జూలై 2023 నుండి అమలు చేయాలని, మార్చి 2024 నుండి పదవి విరమణ పొందిన పెన్షనర్స్ కు పెన్షనర్స్ బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయాలని ఆయన అన్నారు. పెన్షనర్స్ అంటేనే వృద్ధులని, అనేక అనారోగ్య సమస్యలకు గురికావడానికి ఆస్కారం ఉన్నందున ప్రతి జిల్లాలో వెల్ నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి వైద్యాన్ని అందిం చడంతో పాటు కార్పొరేట్, ప్రైవేట్ హాస్పిటల్స్ లో గరిష్ట పరిమితి లేని నగదు రహిత నాణ్యమైనటువంటి వైద్యము పెన్షనర్స్ కి అందునట్లు చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య, హుజురాబాద్ శాఖ ఉపాధ్యక్షులు చొల్లేటి మల్లారెడ్డి, దొంత హరికిషన్, కట్ట నాగభూషణాచారి, శనిగరం నరేందర్, చీకట్ల సమ్మయ్య, రావికంటి రామ కృష్ణయ్య, గౌరిశెట్టి సాంబయ్య, సయ్యద్, మునీరుద్దీన్, గరిగ చంద్రయ్య, తాటిపాముల కనుకయ్య, మండల వీరస్వామి, గాజర్ల బుచ్చిరాజం, గాజ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 30వ తేదీ బుధవారం రోజు హుజురాబాద్ లోని 132 కెవి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని హుజురాబాద్ టౌన్ ట్రాన్స్ కో ఏఈఎం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణం మొత్తం బోర్నపల్లి, కొత్తపల్లి, తుమ్మనపల్లి లలో విద్యుత్ సరఫరా ఉండదని అన్నారు. ప్రజలకు జరిగే అసౌకర్యాన్ని గుర్తించి సహకరించాలని ఆయన కోరారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
బుధవారం 30 ఏప్రిల్ 2025




# భూ భారతి చట్టం రైతులకు చుట్టం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### - భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్నప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్

**సూర్య, కోనరావుపేట**

భూ భారతి చట్టం రైతులకు చుట్టమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025పై అవగాహన సదస్సును కోనరావుపేట మండలం నిజామాబాద్‌లో నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై మాట్లాడారు. ముందుగా ధరణి చట్టం, భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర మంత్రుల సమక్షంలో చట్టాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా భూ భారతిపై ప్రజలకు అవగాహన కలిగేందుకు సదస్సులు నిర్వహిస్తున్నారని అన్నారు.కొన్ని సంవత్సరాలుగా యాజమాన్య హక్కులు ఉన్న కానీ, మనం వాటిని



పొందలేక పోయామని పేర్కొన్నారు.గతంలో అసైన్ మెంట్ కమిటీ ఉండేదని, ధరణి చట్టంతో దానిని తొలగించారని వివరించారు. ధరణి చట్టానికి సరైన ప్రణాళికలు లేకుండా రూపొందించారని విమర్శించారు. తాత ముత్తాతలు కొన్న భూములకు ధరణి వల్ల మళ్ళీ పాత వాళ్ళకే పట్టా రావడంతో రైతులు చాల ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. పేద వారికి ఉపయోగ పడే ప్రతి ఒక్క సంక్షేమ పథకం అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్,500 రూ.లకు సిలిండర్లు సరఫరా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని, ఎస్సీ వర్గీకరణ దశాబ్దాల కల అని దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం జరిగిందన్నారు. యువత కు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నామని వివరించారు. ఈ పథకం ద్వారా సుమారు 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ ఎల్లయ్య, తహశీల్దార్ వరలక్ష్మీ,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, మార్కెట్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న గౌడ్,నాయిని ప్రభాకర్ రెడ్డి,లింబయ్య, మాజీ ఎంపిటిసి చారి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది నూతన టెక్నాలజీపై అవగాహన పెంపొందించుకోవాలి

### - జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే - సైబర్ నిపుణులతో పోలీసు సిబ్బందికి శిక్షణ తరగతులు

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే పిలుపునిచ్చారు. రాష్ట్ర డిజిపి జితేందర్ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు కార్యాలయంలో కరీంనగర్,సిరిసిల్ల,జగిత్యాల,సిద్దిపేట జిల్లాల పోలీసు సిబ్బందికి సైబర్ నేరాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులతో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన సైబర్ నిపుణులు రెండు రోజులపాటు పోలీసు సిబ్బందికి శిక్షణను ఇచ్చారు ఈ శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ



పోలీస్ అధికారులు, సిబ్బంది నిత్య విద్యార్థిగా ఉంటూ ఎప్పటి కప్పుడు సమాజంలో జరిగే మోసాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రజలు ఎక్కువగా సైబర్ నేరాల బారిన పడుతున్న నేపథ్యంలో సిబ్బంది,అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటు సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలన్నారు.సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ను దుర్వినియోగం చేస్తూ మోసాలకు పాల్పడే నేరగాళ్ళకు శిక్ష పడటంతో డిజిటల్ సాక్ష్యాధారాలు ప్రధాన పాత్ర పోషిస్తాయ న్నారు. సైబర్ నేరం జరిగినప్పుడు పిర్యాదు నమోదు నుండి డిజిటల్ ఆధారాలు సేకరణ, విశ్లేషణ మొదలగు అంశాలపై సైబర్ నిపుణులు ఇచ్చిన శిక్షణ సద్వినియోగం చేసుకొని సైబర్ నేరస్థులకి శిక్షలు పడేవిధంగా కృషి చేయాలన్నా రు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్ర య్య, డిఎస్పి రాజ్ కుమార్,సైబర్ నిపుణులు భీమా కృష్ణ నాయక్, అఖిలేష్ రావు కొందరితో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు జర్నలిస్టుల నివాళి

**సూర్య, వేములవాడ**



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలోని బైసరన్ ప్రాంతంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్న పర్యటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మంది పర్యాటకులను పొట్టన బెట్టుకున్న ఉగ్రవాదుల దుశ్చర్యను వేములవాడ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టీయూడబ్ల్యూజే హెచ్-143) తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపంద చర్య అని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ అన్నారు.ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.మంగళవారం పట్టణంలోని చెక్కపల్లి బస్టాండ్ తెలంగాణ తల్లి విగ్రహం ముందు టీయూడబ్ల్యూజే హెచ్ 143 జర్నలిస్టులు కొవ్వొత్తులు వెలిగించి మృతి చెందిన పర్యాటకులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రఫీక్ మాట్లాడుతూ అమాయక పౌరులపై జరిగిన ఈ దాడులు బాధాకరమని, సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.మృతుల కుటుంబాలకు ప్రెస్ క్లబ్ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి దుఃఖంలో పాలుపంచుకుంటున్నామని అన్నారు.ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దేశాభివృద్ధికి, మానవత్వానికి వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిని గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని,వారి కుటుంబాలకు ఈ కష్ట సమయంలో ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు.ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.జమ్మూ కాశ్మీర్ లో శాంతియుత వాతావరణం నెలకొనాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా టెంజు ప్రధాన కార్యదర్శి అజీమ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు, కార్యవర్గ సభ్యులు జిల్లా రమేష్, చెటుపల్లి వెంకటేష్, దెబ్బేటి ప్రవీణ్, షబ్బీర్, వేణు,షేక్ రియాజ్, బండి హరీష్, జబ్బార్, జునైద్, శ్యామ్, ఆసిమొద్దీన్, నయీమ్, ఎంఎ.ఇమ్రాన్, ప్రసాద్, ఫాహద్, సోహెల్, షోయబ్, సంతోష్‌లు పాల్గొన్నారు.

## భగభగ మంటున్న ఎండలు...

**- కర్ఫ్యూను తలపిస్తున్న రోడ్లు**

**సూర్య, గంభీరావుపేట**



ఏప్రిల్ నెలలోనే ఎండలు భగభగ మంటున్నాయి. సూర్యుని ప్రతాపానికి ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇంట్లో కూలర్లు ఏసీల నుండి కదలడం లేదు. మధ్యాహ్నం 12 గంటలకే ఇళ్ల నుండి ఎవరు బయటకి రావడం లేదు. మండల కేంద్రంలోని రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. తెలంగాణ స్తూపం, కూరగాయల మార్కెట్,ప్రధాన చౌరస్తాతో పాటు రోడ్లన్నీ బోసిపోయి కనబడ్డాయి.

## రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రాజీవ్ యువవికాసం బి.సి. కార్పొరేషన్ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అభ్యర్థులు ఇంటర్వ్యూలు హాజరయ్యారు. ఈ సంధ్భంగా ఎంపిడిఓ అబ్దుల్ వాజీద్ మాట్లాడుతూ సుమరు మొత్తం279 దరఖాస్తు దారులు ఉన్నారు తెలిపారు. ఈ కార్య క్రమంలో దరఖాస్తుదారులు మండల పరిషత్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**- రూ. 5వేలు అందజేసిన బిఆర్ఎస్ నాయకులు**

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త చెరిపల్లి నారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. నారాయణ కుటుంబానికి న్యాఫ్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు రూ. 5 వేలు పంపించడంతో మృతుడికి కుమారుడికి బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఐలేని నర్సింగరావు, నాయకులు బండ రమేష్, కొక్కు వెంకటి, శివంది దేవేందర్, సిరిపెల్లి రాజు, అనంత రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో నిరుపేద వ్యక్తి మృతి

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కొమ్ము నర్సయ్య అలియాస్ "పల్లె నర్సయ్య" (42) అనే నిరుపేద వ్యక్తి అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందాడు. నర్సయ్యకి భార్య పద్మ, కుమారుడు నిరంజన్, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కొన్ని రోజుల క్రితం వేములవాడ లో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో నర్సయ్య చేరాడు. మాజీ ఎంపిటిసి మొకానపెల్లి దేవరాజు మంజుల చొరవతో గ్రామస్తులు చందాల రూపంలో కొన్ని డబ్బులు జామచేసి వైద్యం చేపించిన కుటుంబ పెద్ద ను దక్కించుకోలేక పోయామని దుఃఖ సంద్రం లో నర్సయ్య కుటుంబ సభ్యులు మునిగిపోయారు. నర్సయ్య పిల్లలు కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయామనే రోధనలు గ్రామస్తులను కలచి వేసాయి. కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు నర్సయ్య మరణించడంతో ఆ కుటుంబం తీవ్ర దుర్భర పరిస్థితిలోకి నెట్టివేయబడింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్ మాట్లాడుతూ, నర్సయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. గొప్ప మనసున్న దాతలు, గ్రామస్తులు, కూడ ముందుకు రావాలని వేడుకుంటున్నమన్నారు. దిక్కులేనివారైన పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, దాతలు, సామాజిక సేవకులు సహాయం అందించాలని తెలిపారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

బుధవారం 30 ఏప్రిల్ 2025




# భూ భారతి చట్టం ద్వారా భూదార్ సంఖ్య కేటాయింపు

**- ఈ చట్టంతో సాదా బైనామాలకు పరిష్కారం**

**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య,రాయికల్**

మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక భూ భారతి చట్టం ద్వారా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.రాయికల్ మండలంలోని పద్మశాలి కళ్యాణ మండపం హాల్ వద్ద రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజర య్యారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు,ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ భూ భారతి చట్టం ద్వారా సాదా బైనామా దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాదా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారంపై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని,పెండింగ్ సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డీఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు.చిన్న సన్నకారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూము





లకు మాత్రమే సాదా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు.గడిచిన 12 ఏళ్ళలో సాదా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని,రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు.వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని,నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యుటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్‌గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు.భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు.భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు.ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు.

**- పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం**

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. రెవిన్యూ శాఖ పై ప్రభుత్వం రైతులు,న్యాయ నిపుణులు సలహాలతో 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి,పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు.భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన సన్న ధాన్యం కు నేడు యాసంగి సీజన్‌లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వద్దకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి పి మధుసూదన్,రాయికల్ తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యూం,ఎంపీడీవో చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఎంపిఓ సుష్మ, ఏఓ ముక్తేశ్వర్, సింగిల్ విండో చైర్మన్లు ఏనుగు మల్లారెడ్డి, యాదవనేని రాజలింగం యాదవ్,దీటి రాజారెడ్డి, ఏనుగు ముత్యంరెడ్డి,రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా క్లినిక్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్**

**- అనుమతి లేని క్లినిక్ సీజ్**

**సూర్య, మెట్‌పల్లి**





అనుమతులు, వైద్య అర్హతలు లేకుండా క్లినిక్, ఆసుపత్రులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని జ్యోతి క్లినిక్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా, వైద్యానికి అర్హతలు లేకుండా చికిత్సలు చేస్తున్న జ్యోతి క్లినిక్‌ను సీజ్ చేసి హాస్పిటల్ నిర్వాహకుడిని పోలీసులకు అప్పగించాడు. ఆయన వెంట జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.ఆకుల శ్రీనివాస్, మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తుల తయారీ యూనిట్ పరిశీలన

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల అర్బన్ మండలం దరూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ యూనిట్‌ని అధికారులు మంగళవారం పరిశీలించారు. రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ సి.ఇ.ఓ. ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి డి.ఆర్.డి.ఓ. ఆధ్వర్యంలో మహిళ సంఘాల సభ్యులచే ఇట్టి దుస్తులను కుట్టించడం జరుగుతుందని, రూరల్ మండలంలో 3567 జతలు, అర్బన్ మండలంలో 553 జతలు రెండు మండలాల్లో ఆయా గ్రామాల్లో కుట్టించడం జరుగుతుంది.ఇట్టి యూనిట్ ని, కుడుతున్న విధానంని నిర్మల్ జిల్లాకి చెందిన ఏపియం సుభాష్ చంద్రబోస్ పరిశీలించడం జరిగింది. మండల ఏపియం వి. గంగాధర్, సి. సి. విద్యాసాగర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు గంగభవాని, వి.ఓ.ఏ. విజయ, సభ్యురాలు సంగీత ఉన్నారు.

## ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పలు గ్రామాల్లో ఐకెపి కేంద్రాలను మంగళవారం డి ఆర్ డి వో రఘువరన్ సందర్శించారు. మండలంలోని చింతకుంట, భూషణ్ రావు పేట, కథలాపూర్ గ్రామాల్లోనీ ఐకెపి కేంద్రాలను పరిశీలించి కొనుగోలు వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా ఐకెపి ఏ పి ఎం నరహరి, సి సి లు, రైతులు ఉన్నారు.

## విద్యార్థులు ప్రణాళికతో చదివితే లక్ష్యాలు సాధించవచ్చు

**- జగిత్యాల పట్టణ సీఐ వేణుగోపాల్**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**





విద్యార్థులు ప్రణాళికతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని జగిత్యాల పట్టణ సీఐ సూరం వేణుగోపాల్ అన్నారు. ఎర్త్ ఫౌండేషన్ యువతను బాధ్యతాయుతమైన స్థానంలో నిలుపుతుందని వేణు గోపాల్అన్నారు. ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహిస్తున్న పోలీసు, డిఫెన్స్ పరీక్షల ఉచిత శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు "ఉచిత షూ" పంపిణీ కార్యక్రమం ఫౌండేషన్ డైరెక్టర్ ముద్రబోయిన రాజు మంగళవారం చేశారు. ముఖ్య అతిథిగా జగిత్యాల టౌన్ సి ఐ సూరం వేణు గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు దేశ రక్షణ రంగంలో ఉద్యోగాలు చేయుటకు ముందుకు వచ్చేలా చేసిన ఎర్త్ ఫౌండేషన్‌కు అభినందనలు తెలిపారు.ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కార్యక్రమం అందరూ సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.మరొక అతిథి అబాకస్ నిపుణులు గంగాధర్ పాల్గొని జగిత్యాల యువత కోసం ఆర్మీ శిక్షణ ఇవ్వడం మంచి శుభపరిణామని, తనవంతుగా విద్యార్థులకు గణితంలో మెళుకువలు నేర్పేల సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మంగళంపల్లి రాజు, సీనియర్ కో ఆర్డినేటర్ ఆంజనేయులు,నాగరాజు, ట్రైనర్ అనిల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, నిరంతర సాధన భవిష్యత్తుకు తొలిమెట్టు

**- కోరుట్ల సీఐ సురేష్ బాబు**

**సూర్య, కోరుట్ల ప్రతినిధి**





స్థానిక రామక్రిష్ణ డిగ్రీ,పిజి కళాశాలలో మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మూడవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు "విగమ 2025" ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల సీఐ బి.సురేష్ బాబు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణగా ఉంటూ ఉన్నత విద్యను చదివి సమాజంలో మార్పు తీసుకు రావాలని, నిరంతర సాధన ద్వారా విజయం సాధించవచ్చని విద్యార్థులకు నిర్దేశనం చేశారు.కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా జీవితంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ, అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ అధికారి

**సూర్య, ఇబ్రహీంపట్నం**



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఇబ్రహీంపట్నంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలను అక్కడికి వచ్చిన రోగులను అడిగి తెలుసుకున్నారు. ఓపి పరిశీలించారు. టీబి కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ వ్యాధితో రోగులు ఎక్కువమంది వస్తున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందుల గదిని, వ్యాధి నిరోధక టీకాల వ్యాక్సిన్ నిలువలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతికి సంబంధించి సమీక్షించారు. సాధారణ ప్రసవాల యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాలలో అవగాహన కలిగించాలని, వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి గ్రామాలలో ఆశాలు, ఏఎన్ఎంలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.ఎ శ్రీనివాస్, డాక్టర్ అనిల్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయ భాస్కర్, నర్సింగ్ ఆఫీసర్ రాజేందర్, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులకు జీతాలు ఇవ్వాలి - లేకుంటే సమ్మె

**- సమ్మె నోటీస్‌తో హెచ్చరిక**

**సూర్య, మెట్‌పల్లి**

ప్రతి నెల రెండవ తేదీన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల జీతాలు చెల్లించాలని లేని పక్షంలో మూడవ తేదీన సమ్మె చేపడుతామని మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కమిషనర్ మోహన్‌కు సమ్మె నోటీస్ అందజేసి హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ ఇప్పటికే పట్టణ మున్సిపల్ లో రెండు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని. పాత పిఆర్సి బకాయిలు చెల్లించడం లేదని అన్నారు. రెండవ



తేదీలోగా పెండింగ్‌లో ఉన్న రెండు నెలల జీతాలు చెల్లించని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మూడవ తేదీన సమ్మె చేపడుతామని అన్నారు.

## రామగుండం రిక్రియేషన్ క్లబ్ కొవ్వొత్తులతో నివాళి

**- అమాయకులను చంపి రాక్షసానందం పొందే తీవ్రవాదులను అరికట్టండి**
**- రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావు**

**సూర్య-గోదావరిఖని**

జమ్మూకశ్మీర్‌లో పర్యటకులను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు పాశవిక దాడులు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం రాత్రి పట్టణంలో రామగుండం రిక్రియేషన్ క్లబ్ వారు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్ర దాడిలో మృతి చెందిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ కొవ్వొత్తులతో పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా రామగుండం రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది బల్మూరి అమరేందర్ రావు మాట్లాడుతూ పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని, అమాయకులను చంపి రాక్షసానందం పొందే తీవ్రవాదులపై కఠినంగా వ్యవహరించాలని, ఈ విషయంలో మోదీ సర్కార్ కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన




కోరారు. ఈ ర్యాలీ గోదావరిఖని పట్టణంలోని కళ్యాణ్ నగర్ చౌరస్తా నుండి బయలుదేరి లక్ష్మీ నగర్ మీదుగా ప్రధాన చౌరస్తా వరకు సాగింది. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఉపాధ్యక్షులు పుప్పాల విక్రమసింహా రావు, ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ చెరుకు బుచ్చిరెడ్డి, కోశాధికారి తూముల అశోక్ రావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ, సీనియర్ జర్నలిస్ట్, జీవన్ బాబు నిట్టూరి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చింతల రాజిరెడ్డి, చందుపట్ల మల్లారెడ్డి, మంచికట్ల బిక్షపతి, ఐంక రామస్వామి, జి.నాగేశ్వరరావు, మారుపాక రాజేంద్ర కుమార్, చేలుకలపల్లి తిరుపతి, కొల్లూరి శ్రీనివాస్, కజాంపురం రాజేందర్, కోలేటి శ్రీనివాస్, చిట్టిమల్ల కిషోర్, నల్మాస్ సత్తయ్య, గంధం రవీందర్, బండారి ఓదెలు, సామల ఓం ప్రకాష్, డాక్టర్ జి.రమేష్ బాబు, డాక్టర్ కాశిపాక కుమారస్వామి, పోకల ఆంజనేయులు, కొమురవెల్లి సుధాకర్, బల్మూ చంద్ర ప్రకాష్ గుప్తా, మునిగాల వెంకట శ్రీనివాస్ రావు, బయ్యగోని శ్రీనివాస్ (ఎయిర్ టెల్ శ్రీనివాస్), ఉమ్మెత్తుల దేవేందర్ రెడ్డి, చింతకింది కృష్ణ, చీదురాల రవీందర్ తదితరులతోపాటు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా పెద్దపెల్లి పట్టణ బంద్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఈనెల 22న జమ్ము కాశ్మీర్లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్‌లో పాకిస్తాన్ ఉగ్ర ముఖలు దాడి చేసి 28 మంది పర్యాటకులను కాల్చి చెప్పిన ఘటనను పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు నిరసనగా మంగళవారం పెద్ద పెల్లి పట్టణ బందుకు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం నుండి పట్టణంలోని అన్ని రకాల వర్తక, వాణిజ్య వ్యాపారులు సంపూర్ణంగా బందులో పాల్గొన్నారు. ఒక్క షాపు కూడా తెరచుకోక పోవడంతో వీధులన్నీ బోసిపోయి కనిపించాయి.

## పుట్టినరోజు పుణ్యకార్యం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణానికి చెందిన బైరెడ్డి సాగర్ వందన దంప తుల కూతురు సాన్విక పుట్టిన రోజు వేడుకలను మంగళ వారం స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కూతురి పుట్టిన రోజున సేవ కార్యక్రమం చేయాలనే ఉద్దేశంతో స్ఫూర్తి కేంద్రంలో జన్మదిన వేడు కలు నిర్వహించినట్లు తెలిపారు.

## విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలి...

**- ట్రినిటీ విద్యా సంస్థల అధినేత దాసరి మనోహర్ రెడ్డి**
**- ట్రినిటీ కల్చరల్ బాష్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



విద్యార్థులు అన్ని పోటీ పరీక్షల్లో రాణించి లక్ష్యం వైపు పయనించాలని ట్రినిటీ విద్యా సంస్థల అధినేత దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మండలం లోని రాఘవాపూర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ట్రినిటీ డిగ్రీ మరియు పీజీ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని "కల్చరల్ బాష్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంను ట్రినిటీ విద్యా సంస్థల అధినేత దాసరి మనోహర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మొదట కాశ్మీర్‌లోని పహల్గాంలో ముష్కరుల చేతులలో మరణించిన వారికి రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారు కాబట్టి వారి ఆశలను వమ్ము చేయద్దని, గ్రామీణ



ప్రాంత విద్యార్థులు యూ పి ఎస్ సి పరీక్షలలో రాణించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేసారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నీతారెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ ఎం.రామ్ చందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు డబ్బును వృధా చేసుకోవద్దు

**- పిల్లల్ని ఊషన్నపల్లి పాఠశాలలోనే చేర్పించాలని సూచన**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యానందిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు.మంగళవారం ఆయన ఊషన్నపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్లల్ని ఊషన్న పల్లి బడికి పంపించాలని, చదువుతో పాటు పిల్లల్ని అన్ని విషయాల్లో అద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రతిభావంతులైన పిల్లల్ని తయారు చేసినందుకుగాను ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 'బెస్ట్ స్కూల్ అవార్డు', డీఈఓ చేతుల మీదుగా 'చాంపియన్ స్కూల్ అవార్డు' వచ్చిందని ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులకు గుర్తు చేశారు.

## బౌద్ధ క్షేత్రాన్ని అభివృద్ధి చేయాలి

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం ధూళికట్ట బౌద్ధక్షేత్రం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురవుతోందని బుద్ధిస్టులు అన్నారు. మంగళవారం బౌద్ధ స్తూపాన్ని బుద్ధిస్టులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన రోడ్డు సౌకర్యం, నీటివసతి,భద్రత లేకుండా పర్యాటక అభివృద్ధి జరగడం లేదన్నారు. తెలంగాణలోని అతి ప్రాచీనమైన చరిత్ర కలిగిన దూళికట్ట బౌద్ధక్షేత్రం నేడు అంధకారంలో ఉందని అన్నారు. ప్రభుత్వాలు ప్రత్యేక చొరవచూపి బౌద్ధక్షేత్రలను రక్షించి వాటిని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. నిధులను కేటాయించి బౌద్ధక్షేత్రాన్ని అభివృద్ధి చేయడంలేదని వచ్చే నెల మే 12 న బుద్ధపూర్ణిమ సందర్భంగా వేలాది మంది బుద్ధిస్టులు,అభిమానులు, పర్యటకులు దూళికట్ట బౌద్ధకేంద్రనికి చేరుకుంటారని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించి. బౌద్ధ కేంద్రానికి డబుల్ రోడ్డు సౌకర్యం, త్రాగునీరు కోసం బోరుబావి,మరియు పూర్వవైభవం వచ్చేలా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇరుగురాల సాగర్, కలవల అనిల్, ఇరుగురాల శ్రీకాంత్, ఇరుగురాల వంశి, సుంకనపల్లి కార్తీక్, ఇరుగురాల గణేష్, ఇరుగురాల సాయి పాల్గొన్నారు.

## మనస్థాపంతో ఆత్మహత్య

**సూర్య పాలకుర్తి**

కన్నతల్లి మరణంపై తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాలకుర్తి మండలంలో చోటుచేసుకుంది. బసంత నగర్ ఎస్సై ఆర్ స్వామి తెలిపిన వివరాల ప్రకారం మృతుడు బీహార్ రాష్ట్రానికి చెందిన పప్పు కుమార్ 28 సంవత్సరాలు బ్రతుకుతెరువు కొరకు బీహార్ రాష్ట్రం నుండి వచ్చి పెద్దపల్లి కి చెందిన అజయ్ అనే రోడ్ కాంట్రాక్టర్ వద్ద గత రెండు సంవత్సరాల నుండి లోడర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు.జీడి నగర్ గ్రామంలోని దాంబర్ ప్లాంట్ దగ్గర గల షెడ్డులో నివాసం ఉంటున్నాడు, మూడు నెలల క్రితం మృతుని తల్లి అనారోగ్యంతో చనిపోయింది అప్పటి నుండి తరచుగా తన తల్లిని తలుచుకుని బాధపడుతూ మనోవేదన చెందేవాడు, ఈ విషయాన్ని పని వాళ్ళ దగ్గర కూడా చెప్పు బాధపడేవాడు, అదే క్రమంలో తీవ్ర మనస్తాపం చెంది నిన్న రాత్రి జీడీ నగర్, దాంబర్ ప్లాంట్ పక్కన గల వేపచెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. యజమాని మేచినేని అజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ

**సూర్య ఓదెల**



పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో పోత్కపల్లి గ్రామంలో వాహనాల తనిఖీ నిర్వహించినారు. ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై, ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాలపై కేసులు నమోదు చేస్తామని రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహన దారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సై దీకొండ రమేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కరాటే పోటీ విజేతకు బ్లాక్ బెల్టు ప్రధానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




మంకీ ఫస్ట్ కింగ్‌ఫూ సెల్ఫ్ డిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమి ఇండియా సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజులు హైదరాబాద్ నాగోల్ లో ఇండియన్ గ్రాండ్ మాస్టర్ సిహెచ్. మధున్నయ్య (మదన్ కుమార్), ఫౌండర్ అండ్ చీఫ్ ఎగ్జామినర్ నింజా డీ డిగ్రీ అధ్యక్షతన కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్ పోటీలు నిర్వహించారు. పోటీలలో తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి 30 మంది బ్లాక్ బెల్ట్ మాస్టర్లు హాజరయ్యారు. ఈ విభాగంలో గ్రాండ్ మాస్టర్ మధునయ్య పర్యవేక్షణలో స్పారింగ్, కటాస్, కర్రసాము, నాన్ చాక్, తల్వార్ విభాగాలలో విన్యాసాలు సాధించిన మాస్టర్లకు వివిధ హోదాలలో బెల్టులు ప్రదానోత్సవం చేశారు. సుల్తానాబాద్ మండలం నీరుకుళ్ల గ్రామానికి చెందిన పోగుల రంగయ్య బ్లాక్ బెల్ట్ విభాగంలో 2వ డాన్ ఏ గ్రేడ్ సాధించారు. ఈ సందర్భంగా రంగయ్య ఇండియన్ గ్రాండ్ మాస్టర్ మధునయ్య, సంస్థ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అలుగునూరి రాజారావు, వైస్ ప్రెసిడెంట్ సంకె రవీందర్, జాయింట్ సెక్రటరీ బచ్చాల అంజన్న, ట్రెజరరీ అసాది పురుషోత్తం, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ సుధాకర్, మధుకర్, మానుపాటి రాజయ్య, మహేంద్రనాథ్ కుమార్, నర్సయ్యలకు ధన్యవాదాలు తెలిపారు.

# బి.ఆర్.ఎస్ సభతో కాంగ్రెస్ నాయకుల గుండెల్లో గుబులు

**సూర్య కొత్తపల్లి**

బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రజతోత్సవ సభ విజయవంతం కావడంతోనే కాంగ్రెస్ నేతల గుండెల్లో గుబులు పుట్టిందని, అందుకే కాంగ్రెస్ నాయకులు, ప్రజలకు కూడా దూరంగా ఉంటున్నాడని, చొప్పదండి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, న్యాయ వాది కట్టెకోల లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. ఈరోజు స్థానిక మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రజతోత్సవ సభకు నియోజకవర్గం నుంచే కాకుండా అలాగే రాష్ట్ర నలు మూలల నుంచి స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున హాజరైన జనాలను చూసి కాంగ్రెస్ పార్టీకి, అలాగే నియజకవర్గంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు భవిష్యత్ లో ఓటమికి ఈ ఒక్క సభ విజయం కారణంగానే మూలాలు పడ్డాయని, ఎందుకంటే బిఆర్ఎస్ నిర్వహించిన సభ విజయవంతం కాకుండా ఎమ్మెల్యేగా తాను, అలాగే కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కుట్రలు చేశారని, కానీ వాళ్ళ కుట్రలు, కుతంత్రాలు ఫలించకపోవడంతో ఎమ్మెల్యేగా తాను అలాగే కాంగ్రెస్ పార్టీ వైఫల్యంతోనే సభ విజయం సాధించడంతో మదన పడుతున్నారని ఆయన అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయడంతో ఎమ్మెల్యే సత్యంకు, అలాగే కాంగ్రెస్ పార్టీకి కూడా ఓటమి గుబులు పట్టుకుందని ఆయన విమర్శించారు. ఎందుకంటే ఆచరణ సాధ్యం కానీ హామీలతో ఎమ్మెల్యే పదవిని చేపట్టిన



సత్యం, ఎమ్మెల్యేగా తాను వైఫల్యం చెందాడని విమర్శించాడు. 6 గ్యారంటీల క్రింద విద్యార్థినిలకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం, రైతులకు రైతు భరోసా కింద పది నుంచి 15000 లు, నిరుద్యోగ భృతి, వికలాంగుల పెన్షన్ పెంపు, గంగాధరకు డిగ్రీ కాలేజ్, చొప్పదండి నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్‌గా నియోజకవర్గంలో ఏర్పాటు చేయిస్తానని, ఇలా ఆచరణ సాధ్యం కానీ హామీలతో ఎమ్మెల్యేగా గెలిచిన మేడిపల్లి సత్యం, తాను గెలిచిన తర్వాత ఏ ఒక్క హామీని నియోజకవర్గ ప్రజలకు నెరవేర్చలేని అసమర్థుడని ఆయన తేల్చి చెప్పారు. సాగునీరు మాట దేవుడెరుగు, నియోజకవర్గ ప్రజలకు కనీసం తాగునీరు కూడా అందించలేని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమనీ ఆయన దుయ్యబట్టారు. ఈ సమావేశంలో రవీందర్, శ్రీనివాస్, నరేష్, పోచమ్మల్లు, సంపత్ పాల్గొన్నారు.

# బన్సల్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**సూర్య కరీంనగర్ టౌన్**



ఎలాంటి అనుమతులు లేకుండా ప్రచారాలతో అడ్మిషన్‌లు చేస్తున్నా కరీంనగర్ పట్టణంలోని రేకుర్తిలో నిర్వహిస్తున్న బన్సల్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాద్యులు పర్లపల్లి రవీందర్ జిల్లా ఇంటర్మీడియెట్ విద్యా అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ బన్సల్ జూనియర్ కళాశాల, ఐఐటి, జేఈఈ,నీట్ ఫౌండేషన్ పేరుతో ప్రచారాలు నిర్వహిస్తూ అడ్మిషన్‌లు చేస్తున్న ఇట్టి కళాశాలకు ఇంటర్ బోర్డు వారి నుండి ఎలాంటి అనుమతులు లేవు అని, దీనిపై ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రవీందర్ డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు 2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించి ఏ కళాశాలకు కూడా అనుబంధ గుర్తింపు ఇవ్వలేదని, బన్సల్ పేరుతో జూనియర్ కళాశాల అని ప్రచారాలు చేస్తున్న కళాశాలలో చేరి విద్యార్థులు విద్యార్థులు మోసపోవద్దని రవీందర్ అన్నారు.అదేవిధంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక కళాశాలలు జేఈఈ మెయిన్స్‌లో రిజర్వేషన్ కేటగిరి లో వచ్చిన ర్యాంకులను జనరల్ ర్యాంక్‌లుగా ప్రకటిస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నారని దీని మీద విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి అని రవీందర్ అన్నారు.

# సమీక్షా సమావేశము నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**సూర్య కరీంనగర్**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధి కారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్ స్టాప్ అందరితో పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సన జవేరియా పిఓ ఎన్ సిడి డాక్టర్ విప్లవశ్రీ తో కలిసి సమీక్షా సమావేశము నిర్వహించ నైనది. ఈ సమీక్ష సమావేశంలో గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మొదటి కాన్పులన్నీ నార్మల్ డెలివరీ చేయించాలని అందుకు మొదటి కాన్పులకు సంబంధించిన గర్భవతులను వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రోత్సహించి వారికి అన్ని రకాల వైద్య పరీక్షలు క్రమము తప్పకుండా గైనకాలజిస్ట్ డాక్టర్లతో పరీక్షింపజేసి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలలో నార్మల్ డెలివరీ అయ్యేటట్లు చూడాల్సిన బాధ్యత మీ అందరిపై ఉన్నదని ఆదేశించారు. సిజేరియన్ డెలివరీల పర్సంటేజ్ తగ్గించి నార్మల్ డెలివరీ లో పర్సంటేజీ పెంచాలి అని తెలిపారు. అదే విధంగా ఎన్సీడీ కి సంబంధించి 30 సంవత్సరాలు వయస్సు పైబడిన వారందరికీ పరీక్షించి డయాబెటిస్, అధిక రక్తపోటు గలవారికి క్రమం తప్పకుండా మందులు అందేలా చూడాలన్నారు. అన్ని అవుట్ రీచ్ కేంద్రా లలో ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులు నిర్వహించి అందరూ మహిళలకి స్క్రీనింగ్ పూర్తి చేయాలని తద్వారా అందరికీ వైద్య సేవలు పూర్తిగా అందే లా చూడాలని ఆదేశించారు.ఈ సమీక్ష కార్యక్రమములో పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సనా జవేరియా, పి ఓ ఎం సి డి డాక్టర్ విప్లవ శ్రీ,డెమో రాజగోపాల్, ఎన్ హెచ్ ఎం డి పి ఓ స్వామి సూపర్వైజర్ స్టాప్ అందరూ పాల్గొన్నారు.

# ముస్లింల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం వక్ఫ్‌పై సవరణలు చేపట్టింది

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర**

**సూర్య తిమ్మాపూర్/ కరీంనగర్ ప్రతినిధి**

వక్ఫ్ నిబంధనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడానికి, పేద మధ్యతరగతి ముస్లింల ప్రయోజనాలు, సంక్షేమం అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం వక్ఫ్ (సవరణ) చట్టం చేపట్టిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, వక్ఫ్ బోర్డు సవరణ కమిటీ తిమ్మాపూర్ మండల ప్రోగ్రాం కన్వీనర్ బూట్ల శ్రీనివాస్ అధ్యక్షతన వక్ఫ్ చట్ట సవరణ -2025 జన జాగరణ అభియాన్ మండల కార్యశాల ప్రోగ్రాం సోమవారం రోజున కొత్త పల్లిలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి ఆయన మాట్లాడుతూ వక్ఫ్ అనేది ఇస్లామిక్ చట్ట ప్రకారం ఇవ్వబడిన తిరిగి ఇవ్వలేని దాతృత్వ నిధి అన్నారు. భారతదేశంలో 1996 నుండి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. 2018 కేంద్రీయ వక్ఫ్ పరిషత్ నివేదిక ప్రకారం భారత్లో 10 లక్షల కోట్లకు పైగా అంచనా విలువ కలిగిన ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్ కు ఆస్తులు ఉన్నాయని తెలిపారు. అయితే వక్ఫ్ యొక్క పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి, బోర్డులో ఎవరు ఎవరికి జవాబు దారిగా ఉండడం లేదని, ఆ కారణం చేతనే మోడీ ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్ఫ్(సవరణ) చట్టం-2025ను ప్రవేశపెట్టిందన్నారు. ఇట్టి ప్రోగ్రాంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల కన్వీనర్ వక్ఫ్ బోర్డు సవరణ చట్టం కమిటీ కో కన్వీనర్లు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,బోనాల మోహన్,మండల ఉపాధ్యక్షులు తమ్మనవేణి రాజు,జిల్లా ఓబీసీ కార్యదర్శి ఎర్రోజు లక్మన్, బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్,బూత్ అధ్యక్షులు బండి స్వామి, తమ్మణవేని మహేష్, గొల్లపల్లి మల్లేశం గౌడ్,సుద్దాల సతీష్,పుట్ట ఓంకార్,లెనిన్, సిరిసిల్ల నర్సయ్య, ఇజ్జగిరి హరీష్,వరుకోలు రాజయ్య,మల్లెతుల అశోక్, వినవంక అంజయ్య, కొత్తూరు శ్రీనివాస్,చిందం అంజి పాల్గొన్నారు.

# పాకిస్తాన్ తీవ్రవాదాన్ని అరికట్టండి

**సూర్య కరీంనగర్ టౌన్**



పాకిస్తాన్ తీవ్రవాదాన్ని అరికట్టాలని, మావోయిస్టులతో చర్చలు జరపాలని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం ప్రజామిత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 22న జమ్ము కాశ్మీర్ రాష్ట్రం అనంతనాగ్ జిల్లా పహెల్గాం ప్రాంతంలోని బైసరన్ లోయ దగ్గర తీవ్రవాదులు జరిపిన కాల్పులను ఆయన తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం దీని మీద తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎందుకంటే పాకిస్తాన్ దేశం ఉన్నంతవరకు కూడా ఇటువంటి చర్యలకు పాకిస్తాన్ గతంలో పాల్పడింది, భవిష్యత్తులో కూడా పాల్పడుతుంది అన్నారు.చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఆపరేషన్ కగారును ఆపాలని పలు రాజకీయ పార్టీలు ఆలస్యంగానైనా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి అన్నారు. ఇప్పటికైనా భారత దేశ అఖిల పక్షాలు సిపిఐ,సిపిఎం,కాంగ్రెస్,డీఎంకే,బిఆర్ఎస్,తదితర పార్టీలు,తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు ఈ బృందానికి నాయకత్వం వహించి ప్రధానమంత్రి మోడీని కలిసి దీన్ని ఒక సామాజిక ఆర్థిక రాజకీయ కోణంలో ఆలోచించి పరిష్కరించాలని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ కోరారు. ఈ మీడియా సమావేశంలో కొంపెల్లి రవీందర్, శ్రీరాముల కిషన్, బైరం రాజేందర్, గాజం నరేందర్, నాగరాజు, అమృత రావులు పాల్గొన్నారు.

# ప్రశాంతతతోనే శుభ పరిణామాలు

**- వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ**

**సూర్య కరీంనగర్**



మనసు ప్రశాంతంగా ఉంటేనే శుభ పరిణమాలు జరుగుతాయని శ్రీదుర్గా భవానీ ఆలయ ధర్మాధికారి, వేద పండితులు పురాణం మహేశ్వర శర్మ అన్నారు. కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ అష్టమ వార్షికోత్సవం సందర్భంగా రెండవ రోజైనా మంగళవారం శతచండీ మహాయాగాన్ని కొనసాగించారు. సుహాసినీలు సౌందర్యలహరి పారాయణం చేసారు.ఈ సందర్భంగా ఆయన అధ్యాత్మిక ప్రసంగం చేస్తు కష్టకాలంలో మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలన్నారు. ప్రశాంతమైన మనసులో శుభకరమైన ఆలోచనలు ఉత్పన్నమౌతాయని సమస్యలకు పరిష్కారాలు గోచరిస్తాయన్నారు. శాంతచిత్తులు రాగ ద్వేష క్రోధ రహితులవుతారన్నారు. మనం అంతులేని కోరికలతో అశాంతిని సృష్టించుకుంటున్నమన్నారు. పంచేంద్రియాలు పనిచేస్తున్నంత కాలం మనిషిని అసంతృప్తి పీడిస్తునే ఉంటుందన్నారు. కోరికలు తీరనప్పుడు కోపం ప్రజ్వరిల్లుతుందని ఆశాంతితో మనసు బరువెక్కుతుందని, ఆ్యశాంతి ఆధర్మాన్ని ప్రోత్సహిస్తుందని మనిషిని పతనావస్థకు చేరుస్తుందన్నారు. సత్వగుణ సంపన్నులకు శాంతమే భూషణమవుతుందన్నారు.ఈ పూజల్లో ఆలయ వ్యవస్థాపక చైర్మెన్ వంగళ లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి వేములవాడ ద్రోణాచారి, దేసు ప్రదీప్, శీతల్, ఆలయ నిర్వహణ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.

# కల్వచర్లలో నూతన ట్రాన్స్ఫార్మ్ ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో మంగళవారం నూతన ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించారు. గ్రామంలోనీ రెండ్ల వాడ, శివాలయం వీధికి తరచూ కరెంట్ ఓవర్ లోడ్ సమస్య ఉందని గ్రామస్థులు తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు సమస్యను వివరించగా వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాటలాడి గ్రామంలో ఓవర్ లోడ్ సమస్య ఉన్న ప్రతిచోట సర్వే చేసి నూతన ట్రాన్స్ఫార్మ్ (డి టి ఆర్) ఏర్పాటు చేయాలని డిఈ గారికి ఆదేశాలు ఇవ్వగా ఎడి,ఏఈ, లైన్ మెన్ గ్రామంలో పర్యటించి మూడు చోట్ల అవసరం ఉన్నదని నిర్ణయించారు. మూడు డి టి ఆర్ ట్రాన్స్ఫర్లను సాంక్షన్ చేయడం జరిగింది. అందులో భాగంగా మొదటి డి టి ఆర్ ను రెండ్ల వాడ,శివాలయం వీధిలో అమర్చడం జరిగింది.ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి,గ్రామ మహిళలు, గ్రామ ప్రజలు,నాయకులు కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించడం జరిగింది. ఇక రెండు కూడా త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.ఓవర్ లోడ్ సమస్యను తెలిపిన వెంటనే పరిష్కరించిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబుకు,డిఇ, ఏఈ, ఎడి, లైన్ మెన్, తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ రమణ రెడ్డి, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్,మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,ముచకుర్తి శ్రీనివాస్, బిరుదు లక్ష్మణ్,అర్రెల్లి కొమ్మురయ్య, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి,రెండ్ల రజిత,రాపెల్లి కోమలత పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి


**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

**సూర్య కరీంనగర్ టౌన్**



ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అలవెన్స్ వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు గతంలో ఇచ్చినట్లుగా వేసవిని దృష్టిలో ఉంచుకొని మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ప్రత్యేకంగా సమ్మర్ అలవెన్స్ చెల్లించాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వీపరీతమైన ఎండలు కొడుతున్న ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లోకనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం అవుతున్నారని, మంచినీటి సౌకర్యం, నీడ సౌకర్యం, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణి తో పాటు దూర ప్రాంతాలకు రవాణా సౌకర్యం కల్పించి కొలుతలు లేకుండా పని కల్పించాలని అన్నారు. వేసవి తీవ్రతను పరిగణలోకి తీసుకొని ఉపాధి కూలీలకు మే నెలలో 30 శాతం, ఏప్రిల్ నెలలో 35 శాతం, మే నెలలో 40 శాతం సమ్మర్ అలవెన్స్ చెల్లించాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.

## కళ్యాణ లక్ష్మితో...
# పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా
### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




**సూర్య గంగాధర**
కళ్యాణ లక్ష్మితో పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోస ఇస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం మధురానగర్‌లో వివిధ గ్రామాలకు చెందిన 131 మంది లబ్ధిదారులకు రూ.1కోటి 31 లక్షల 15 వేల 196 రూపా యల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ కళ్యాణ లక్ష్మితో తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తర గతి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మహిళల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోం ది. మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలల్లో మహిళలకు ప్రత్యేక స్థానాన్ని కల్పించిందన్నారు. మహాలక్ష్మి పథకంతో తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించిందన్నారు.గృహజ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును, 500 రూపా యలకే సిలిండర్లు అందజేస్తూ మహిళా అభ్యు న్నతికి ప్రభుత్వం కృషి చేస్తోంద న్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంతో గ్రామాల్లో అర్హు లైన ప్రతి కుటుం బానికి సొంత ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తుంద న్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థి కంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్య క్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, పడాల రాజన్న, సత్తు కనుకయ్య,వేముల అంజి,ఎమ్మార్వో అను పమ రావు, ఎంపీడీవో రాము పాల్గొన్నారు.

# నూతన యన్.సి.సి. కల్నల్ అధికారిని సన్మానించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**సూర్య కరీంనగర్**
నేటి సమాజంలో విద్యార్థుల్లో దేశభక్తిని రెట్టింపు ఉత్సాహంతో పెంపొందించాలని, దేశాన్ని రక్షించ దానికై అన్ని వేళలల్లో అందుబాటులో ఉండాలని తద్వారా సమాజంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక కొత్త పల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్‌కు విచ్చేసినటు వంటి నూతనంగా నియమింపబడిన కల్నల్ అధికారి ఎ.కె.జయంత పాఠశాలకు విచ్చేసిన సందర్భంగా వారికి పూల మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ యన్.సి.సి విద్యా ర్థుల్లో దేశభక్తిని పెంపొందించే విధంగా మరియు సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలుపుతూ యన్.సి.సి వారి విధివిధానాలు చాలా ప్రశం సనీయమైనవని, పౌరులకు రక్షణ కవచంలాం టివని వారు అభివర్ణించారు. నూతనంగా నియమితులైన కల్నల్ అధికారి ఎ.కె. జయంతకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, వారి ఆధ్వ ర్యంలో నిర్వహించబడే వివిధ కార్యక్రమాలకు చేయూతనిస్తామని, విద్యార్థులను కూడా అధిక సంఖ్యలో ప్రోత్సహించి కార్యక్రమాలను విజయ వంతం చేస్తామని అన్నారు. జయంత మాట్లా డుతూ అల్ఫోర్స్ పాఠశాలలో యన్.సి.సికి సంబంధించిన ప్రణాళికలను చాలా చక్కగా రూపొందించడమే కాకుండా వాటిని సకాలంలో అమలుపరుస్తున్నారని ప్రశంసిస్తు పాఠశాల పాఠ్యాంశ ప్రణాళికల్లో భాగంగా విద్యార్థులకు పలు నైతిక విలువలతో పాటు దేశ రక్షణకు సంబంధించిన విషయాలు బోధించడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల సిబ్బంది, యన్.సి.సి. అధికారులు పాల్గొన్నారు.

# అధికారుల తీరుతో ఆగమవుతున్న గ్రామాలు
### - హరీష్ వర్మ అప్పని



**సూర్య, వీణవంక**
ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్స రంన్నర అవుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా అధికారుల పాలన కొనసా గిస్తూ గ్రామాలను ఆగం చేస్తున్న తుగ్లక్ కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అధికారుల పాలనలో ఏ పథక మైనా అర్హులైన లబ్ధిదారులకు కాకుండా వారు కనుసైగల్లో కనీసం గ్రామసభలు నిర్వహించ కుండా గ్రామ ప్రజలను విచారించకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అధికార పార్టీ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఆదేశాల అనుసారం పనిచేయడం జరుగుతుందని బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ అప్పని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అధికారులు పార్టీలకు అనుకూలంగా కాకుండా ప్రజలకు సేవ చేసే దిశగా వారి విధా నాలు ఉండాలని, ఇప్పటికైనా అధికా రులు రాజకీయం చేయకుండా వారి విధులను నిర్వహించే దిశగా ఆలోచనలు ఉండాలని, అధికా రులు రాజకీయం చేస్తే ఎవరు ఊరుకోరని అధికారులను హెచ్చరిం చారు. నేడు రామకృష్ణాపూర్ గ్రామపంచాయతి పరిధిలో ఎంపీడీవో ఆధ్వర్యంలో సర్వేలు నిర్వ హించడం జరిగిందని, కానీ ఎవరికి సంబంధం లేకుండా గ్రామపంచాయతి కార్యదర్శి, ఇంది రమ్మ ఇండ్ల కమిటి ఆధ్వర్యంలో సర్వేలు చేయడం సిగ్గుచేటని, ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు తీసుకొని గ్రామ సభల నిర్వహించి వచ్చిన పేర్లు కాకుండా వారికి నచ్చిన మెచ్చిన వారికి ఇల్లు కేటాయించే దిశగా అధికారులు చొరవ చూపడం సిగ్గు చేటు అని అన్నారు. ఇప్పటికైనా అధికారులు రాజకీయం చేయకుండా వారి విధులు చేసుకునే దిశగా ఆలోచన చేస్తే బాగుంటుందని, గతంలో ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు తీసుకుని గ్రామసభలు నిర్వహించి గ్రామ ప్రజల మధ్య గొడవలు సృష్టించిన దుస్థితి ఉందని అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా నిజ మైన లబ్ధిదారులను గుర్తించి వారికి ఆంక్షలు లేని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిధులు కేటాయిం చాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ క్రొవ్వొత్తుల ర్యాలీ
**సూర్య కరీంనగర్ టౌన్**



లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో కాశ్మీర్ పహెల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ శాతవాహన యూనివర్సిటీ చౌరస్తాలో క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ మానువాడ శంకర్, కార్యదర్శి లయన్ ననువాల గిరిధర్ రావు, LCIF కోఆర్డినేటర్ లయన్ అక్కినపల్లి అజయ్ కుమార్,ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ పాశం నర్సింహా రెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ చిలువూరి రాములు, డైరెక్టర్ గోనె చంద్రారెడ్డి, లయన్ ఆరెపెల్లి సంపత్, లయన్ శ్రీరామోజు దేవేందర్, గుజ్జుల రామకృష్ణ పాల్గొన్నారు.

## విద్యార్థినికి సన్మానం
**సూర్య కరీంనగర్ టౌన్**



లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు లయన్ మాను వాడ శంకర్-లేడీ లయన్ మానువాడ వనజ కూతురు చిరంజీవి శ్రీవిద్య ఇంటర్మీడియట్ బై పి సి విభాగంలో 993/1000 రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన సందర్భంగా గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది, భవిష్యత్ లో ఇంకా మంచి స్థాయికి ఎదగాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ ననువాల గిరిధర్ రావు, LCIF కో ఆర్డినేటర్ లయన్ అక్కినపల్లి అజయ్, ఫస్ట్ వైస్ ప్రెసి డెంట్ లయన్ పాశం నర్సింహారెడ్డి,సెకండ్ వైస్ ప్రెసిడెంట్ చిలువూరి రాములు, డైరెక్టర్లు లయన్ గోనె చంద్రారెడ్డి, లయన్ ఆరెపెల్లి సంపత్, లయన్ శ్రీరామోజు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్నకొండలో చలి వేంద్రం ఏర్పాటు చేసిన యువత
**సూర్య, చొప్పదండి**



ఆర్నకొండ గ్రామంలో మంగళవారం గ్రామ ప్రజలు యువత కలిసి చలి వేంద్రం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రయాణికులు, వాహనదారుల దాహం తీర్చేందుకు ఈ చలి వేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో మచ్చ రమేష్,గడ్డం తిరుపతి రెడ్డి,తాల్లపెల్లి రవి, చాతర్ల శ్రీనివాస్,ఎనగందుల వేణు,గోపు వెంక ట్ రెడ్డి,పిట్ట మనోహర్,సోమిడి అనిల్, పూసల మహేష్, తమ్మడి లచ్చయ్య, ఇరుకుల్ల శంకర్, వాసుదేవ్,కుక్కల బాబు,గర్శకుర్తి లచ్చయ్య, దామెర మధుసూదన్ రెడ్డి,నాయిని కాంతయ్య, మొదుంపెల్లి అజిత్,పసుల అనిల్, రాపర్తి రాజు, గర్శకుర్తి సునీత, మోదుంపెల్లి ఉదయ్, సోమిడి అరుణ్, కుక్కల కృపాకర్, అజయ్, తమ్మడి లక్ష్మణ్,తాల్లపెల్లి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి
### - డీ ఆర్ ఓ వెంకటేశ్వర్లు



**సూర్య కరీంనగర్**
వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్షకు జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని డీఆర్ ఓ వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా పరిధిలో మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే 2975 మంది విద్యార్థుల కోసం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని పేర్కొన్నారు.పరీక్షకు ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.మే 4న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1-30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వాలని, మధ్యాహ్నం 1-30 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, 1-40 లోపు విద్యార్థులు డాక్యుమెంట్ వెరిఫికేషన్ (ఐడి కార్డు అలాటెడ్ సెంటర్) పూర్తి చేసుకుని పరీక్ష హాల్ కు చేరుకోవాలని సూచించారు. నీట్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతుందని అన్నారు. ఈ సమా వేశంలో నీట్ పరీక్ష జిల్లా కోఆర్డి నేటర్ పంకజ్ కుమార్, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్, జిల్లా వైద్యాధికారి వెంకట రమణ, ఎంపీడీసీఎల్ ఏ.డి.ఈ లావణ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఏసీపీ మాధవి, అగ్నిమాపక డీఎఫ్ఓ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సరైన పద్ధతిలో అమలు చేయాలి

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ - నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించిన సీపీ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సరైన పద్ధతిలో అమలు చేయాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్. అధికారులను ఆదేశించారు. కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందంర్భంగా పోలీస్ కమీషనర్, పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శిస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. డివిజన్ల వారీగా ఏసీపీ అధికారులు ప్రతి నెలా నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఆకస్మికంగా తలెత్తే శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కొనేందుకు సిబ్బంది లాఠీలు, హెల్మెట్‌లు వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ఎస్ హెచ్ ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు పోలీస్ స్టేషన్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ సరైన పద్ధతిలో ఉండాలని, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేయాలని, వదిలివేయబడిన వాహనాలను వేలం వేసేందుకు పై అధికారులకు తెలియజేయాలని చెప్పారు. రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, పాయింట్ బుక్‌ల ఏర్పాటు, సమన్ల జారీ వంటి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కు ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌ను ఇంచార్జ్‌గా నియమించాలని, తిరిగి సెక్టార్‌లను రెండు మూడు గ్రామాలతో కలిపి సబ్-సెక్టార్లుగా విభజించి వాటికి పోలీస్ కానిస్టేబుళ్లను కేటాయించాలని ఆదేశించారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన కొత్త సమాచారం సేకరించి నమోదు చేసుకోవాలని అన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గంజాయి నిర్మూలనలో భాగంగా స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నందున ప్రజల్లో వాటిపై అవగాహన పెంచాలని, పెండింగ్ వారెంట్లను అమలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించి, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కమిషనరేట్ వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లకు, అధికారులకు కేటాయించిన వాహనాలను తనిఖీ చేసి వాటిని సక్రమంగా వినియోగించాలని, డ్రైవర్లకు ఎప్పటికప్పుడు సరైన శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్, ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర, అడిషనల్ ఎస్పీ నరేందర్, ఏసీపీలు వెంకటస్వామి (టౌన్), హుజురాబాద్ ఏసీపీ సిహెచ్ శ్రీనివాస్, యాదగిరి స్వామి (ట్రాఫిక్), శ్రీనివాస్ (ఎస్బి), మాధవి (ఫంక్షనల్ వర్టికల్స్), వేణుగోపాల్ (సీటీసీ), కాశయ్య (సీసీఎస్) లతో పాటు కమిషనరేట్‌లోని అన్ని విభాగాల, పోలీస్ స్టేషన్ల, సర్కిల్‌లకు చెందిన ఇన్‌స్పెక్టర్లు, హెడ్ క్వార్టర్స్ లోని అన్ని విభాగాల రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్ హెచ్ ఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హత లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

**- ఇండ్లు ఇప్పిస్తాం.. మాకు ఎంతిస్తావ్? - ప్రొసీడింగ్ కూడా ఇస్తాం?**

**- బహిర్గతంగానే బేరాలాట?- వాటర్ ట్యాంక్ ఎక్కి మహిళల నిరసన**

**సూర్య, ఇల్లందకుంట**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఆ మధ్యనే మండలంలోని అధికారుల చేత సర్వే చేయించి లిస్టును ప్రిపేర్ చేసి ఆయా గ్రామాలలో అర్హుల జాబితాను గ్రామ పంచాయతీలలో అంటించడం జరిగింది. అది అలా ఉంటే ఈ మధ్యనే ఇందిరమ్మ కమిటీల పేరుతో గ్రామాలలో సరిగ్గా విషయ పరిజ్ఞానం లేని వారు కమిటీలలో మెంబర్లుగా ఉండి, వారికి నచ్చిన వారి పేర్లతో తయారు చేసిన లిస్టును ప్రణవ్ బాబుకు అందిస్తే, ఆ లిస్టు ఎంతవరకు కరెక్ట్ అని, దానిపై ఒకసారి ఆయా గ్రామాలలో అధికారుల చేత గ్రామసభ ఏర్పాటు చేసి లిస్టులను ఫైనల్ చేయించాల్సింది పోయి, గుడ్డిగా ఇందిరమ్మ కమిటీ ఇచ్చిన లిస్టునే ఫైనల్ అని అధికారులకు పంపించి వారికి ఇండ్ల మంజూరు జరిగిందని చెప్పడం వలన మండలంలోని 18 గ్రామాలలో ప్రజలు ప్రణవ్ బాబు తీరుపై కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. మంగళవారం మండలంలోని సిరిసేడు గ్రామంలో నిజమైన అర్హత కలిగి ఉన్న మాకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని మహిళలు వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపిన సంఘటన చోటుచేసుకుంది. ఇందిరమ్మ కమిటీ పేరుతో ఇష్టరాజ్యంగా ఇండ్ల మంజూరు చేశారని, కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు అయితే గ్రామాలలో మీకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తాం.. ఎంతిస్తావ్?? అని బహిర్గతంగానే భేరసారాలు చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలకు సుపరిపాలన ప్రజాపాలన అందిస్తామన్న కాంగ్రెస్, 6 గ్యారంటీ ల పేరుతో ఇప్పటికే మమ్మల్ని మోసం చేసి మా చేత ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి, కనీసం ఈరోజు మాకు ఉండడానికి ఇండ్ల మంజూరు విషయంలో బేరసారాలకు దిగడం మమ్మల్ని బాధించిందని, మేము కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎంత తప్పు చేశామో అర్థమైందని, ఇలాంటి తప్పు మళ్లీ చేయబోమని, రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి, ప్రణవ్ బాబుకు మా సత్తా ఏంటో చూపిస్తామని, ఇలా వ్యవహరిస్తే ప్రణవ్ బాబుకు ఎమ్మెల్యే పదవి అందని ద్రాక్షే అవుతుందని, ఇకనైనా ప్రణవ్ బాబు చొరవ తీసుకుని గ్రామాలలో నిజమైన అర్హులకే ఇండ్ల మంజూరు జరిగేలా కృషి చేయాలని కోరుకుంటున్నారు.







# కొండగట్టు అంజన్న ఆలయంలో పోటెత్తిన భక్తులు

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో మంగళ వారం భక్తుల రద్దీ నెలకొంది . వేసవి సెలవు కావడంతో సోమవారం కొండగట్టు గుట్టపై రాత్రి బస చేసి భక్తులు తెల్ల జామున నుంచి స్వామి వారి దర్శనానికి క్యూ లైన్ లో బారులు తీరారు .అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తుల రద్దీ ఎక్కువ ఉండడంతో వై జంక్షన్ వద్ద గల పార్కింగ్ స్థలంలో వాహనాలను పార్క్ చేసేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లుగా అధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేశారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి పోలీస్ స్టేషన్ను ఎస్పీ మహేశ్ బి. గితే మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న కేసులను ఎస్ఐ ఎల్ల గౌడ్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేశ్ బి. గితే మాట్లాడుతూ ...పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యారుదలపై తక్షణమే స్పందించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని, చట్టపరిధిలో సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్కి వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించి కేసులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. వీరి వెంట డి.ఎస్.పి చంద్రశేఖర్ రెడ్డి ,సిఐ శ్రీనివాస్, ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్, వీర్నపల్లి ఎస్ఐ ఎల్లా గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ.

**- నగరపాలక సంస్థ ఆద్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ తరగతులు**

**- కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్**

**సూర్య కరీంనగర్**




క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ...మంచి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ ఆద్వర్యంలో ప్రతి సంవత్సరం వేసవి క్రీడా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం రోజు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అధ్యక్షతన సమ్మర్ క్యాంపు ఏర్పాటు పై డివైఎస్ వో సమక్షంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2025 వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్టేడియంలో మే 12 నుండి వ తేదీ నుండి నిర్వహించనున్నారు. శిక్షణా శిబిరంలో పెట్టాల్సిన క్రీడా అంశాల పై చర్చించి... వివిధ క్రీడా అంశాల పై శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయం తీసున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... కరీంనగర్ నగరంలో విద్యార్థిని విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందు నగరపాలక సంస్థ ప్రతి ఏటా ప్రత్యేక క్రీడా శిక్షణ తరగతులను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ప్రధానంగా 2025 క్రీడా శిక్షణ శిబిరం లో 1. ఆర్చరీ 2. అథ్లెటిక్స్ 3. బాస్కెట్‌బాల్ 4.క్రికెట్ 5. చెస్ 6. ఫుట్ బాల్ 7.హ్యాండ్‌బాల్ 8. హాకి 9. జూడో 10. ఖో-ఖో 11. కబడ్డీ 12. కరాటే 13. సాఫ్ట్ బాల్ 14. వాలీ బాల్ 15. యోగా 16. రెజ్లింగ్ క్రీడల పై 4 వ తరగతి నుండి 12 వ తరగతి లోపు గల విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. క్రీడా శాఖ ,జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ వారి సహకారంతో సంబంధించిన క్రీడా అంశాల పై నెల పాటు శిక్షణ ఇస్తూ...పౌష్టికాహారం కూడ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడా శిక్షణ తరగతులను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేస్కోవాలని పిలుపు నిచ్చారు. ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు తేదీ 02.05.2025 నుండి 09.05.2025 సాయంత్రం 5 గంటల లోపు ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్ తో డా. బి ఆర్ అంబేద్కర్ స్టేడియంలో దరఖాస్తు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశం లో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గారు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నందేల్లి మహిపాల్,గాసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తుమ్మ రమేష్ రెడ్డి ,SGFకార్యదర్శి బి.వేణు గోపాల్,PETA అధ్యక్షులు . శ్రీనివాస్,అంతటి శంకరయ్య , కోశాధికారి శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఆర్థిక చేయూత సిఎం రిలీఫ్ ఫండ్

**సూర్య,రాయికల్**

పేద ప్రజలకు ఆర్థిక చేయూతగా సిఎం రిలీఫ్ ఫండ్,ఆడ బిడ్డల పెళ్లికి అండగా కళ్యాణ లక్ష్మి పథకాలు నిలుస్తున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ పట్టణ పద్మశాలి సంఘ భవనం లో నూతన అర్ ఓ అర్ చట్టం 2025 భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం రాయికల్ పట్టణ, మండలానికి చెందిన లబ్ధిదారులకు 60 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 17 లక్షల50 వేల రూపాయల విలువగల చెక్కులను, 14మందికి కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా



మంజూరైన 14 లక్షల రూపాయలు చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూభారతి తో రైతులకు సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కరించే అవకాశం ఉందని,గ్రామ స్థాయిలోనే భూభారతి చట్టం అమలు అయ్యేవిధంగా చూడాలన్నారు. అసైన్డ్ భూములు,అటవి భూముల విషయం లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, ఎంపీడీవో చిరంజీవి, ఎమ్మార్వో ఖయ్యూం,పాక్స్ ఛైర్మన్ లు ఏనుగు మల్లారెడ్డి, రాజలింగం,ముత్యం రెడ్డి,రాజిరెడ్డి, ఎంపీవో సుష్మా,ఏ. ఓ.ముక్తేశ్వర్, నాయకులు మోర హనుమండ్లు,కోల శ్రీనివాస్, అచ్యుత్ రావు,రవీందర్ రావు,రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,ముకీద్, శ్రీనివాస్, గంగారెడ్డి, కొండల్ రెడ్డి,జీవన్ రెడ్డి,రాజారెడ్డి,వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు,ఎంపిటిసిలు,రాయికల్ పట్టణ, మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం సిఎం రేవంత్ కృషి చేస్తున్నారు

## - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**

తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కోసం,పేద ప్రజల సంక్షేమం కోసం సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ మండలంలోని కొత్తపేట,మూటపల్లి,ఇటిక్యాల,కుమ్మరిపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఎంఎల్ఏ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్ లో చదివిన ముఖ్యమంత్రికి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పై పూర్తి అవగాహన ఉందని,అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సరిపోయే దుస్తులను మహిళా సంఘాల ఆధ్వర్యంలో తయారీకి ఒప్పందం చేశారన్నారు.సైన్స్ ల్యాబ్ ఏర్పాటు తో



విద్యార్థులకు విజ్ఞానం పెంపొందుతుందన్నారు.రాయికల్ మండలం లో బీటీ రోడ్ల కు నిధులు మంజూరు అయ్యాయని, త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు.పల్లె దవాఖానా ఏర్పాటుతో ప్రజలకు చేరువలో నాణ్యమైన వైద్యం అందుతుందన్నారు. రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 13 లక్షల 50వేల తో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, గ్రామంలో 15 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసారు. అలాగే ఇటిక్యాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో13 లక్షలతో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి శంకుస్థాపన,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి,గ్రామంలో పల్లె దావకాన నిర్మాణానికి స్థల పరిశీలన చేసారు. అనంతరం ఇటిక్యాల రామారావు పల్లె గ్రామాల మధ్య 9కోట్ల తో నూతనంగా నిర్మిస్తున్న వంతెన పనులను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరిశీలించారు.రాయికల్ మండలం కుమ్మరి పెల్లి గ్రామంలో 1కోటి 50 లక్షలతో నిర్మించనున్న వీరాపూర్ నుండి కుమ్మరి పెల్లి బీటీ రోడ్డు పనులను ఎంఎల్ఏ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ నాయకులు,ఆయా గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో

# ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో వార్షికోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కె. రామకృష్ణ మాట్లాడుతూ, మన కళాశాల స్వయం ప్రతిపత్తి హోదాను సాధించడంతో విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించగలుగుతున్నామని తెలిపారు. మంచి ప్రణాళిక, నిరంతర శ్రమ, కృషి అంకితభావంతో విద్యార్థులు ఉన్నత స్థాయి లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. కళాశాలలో చదువుతున్న రోజులు హ్యాపీ డేస్ లాంటివని, చదువుతో పాటు సమాంతరంగా కెరీర్ సంబంధించిన వాటికి సన్నద్ధమవుతూ ఉండాలన్నారు. త్వరలో విద్యార్థుల అవసరాల మేరకు మంచి డిమాండ్ ఉన్న పిజి. కోర్సులు మొదలు పెట్టవచ్చన్నారు. త్వరలో జరుగబోయే సెమిస్టర్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నారు.ఆఖరి సంవత్సర బి.ఏ. విద్యార్థిని ఫలక్ కార్యక్రమానికి యాంకరింగ్ చేయగా మేఘన, శ్రీయ కుమారి, మీనాక్షి, తదితరులు తమ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా. ప్రమోద్ కుమార్, జి. చంద్రయ్య, డా. వరప్రసాద్, ఎం.ఎ. రహీమ్, సంగీత రాణి, డాక్టర్ వాసవి, కుమారి నీర్జ, మల్లికార్జున, జమున విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య ఇబ్రహీంపట్నం**



తెలంగాణ జన సమితి పార్టీ 7వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలో ని కొత్త బస్టాండ్ లో తెలంగాణ జన సమితి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు ఏశాల గంగారెడ్డి జండా ఆవిష్కరించారు. అనంతరం జనసమితి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పై పోరాటం లో తెలంగాణ జన సమితి పార్టీ ముందు ఉంటుంది, నిరంతరం ప్రజా సమస్యలపై, విద్యార్థి-నిరుద్యోగ సమస్యపై పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ తెలంగాణ జన సమితి పార్టీ అని, రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ రైతుల సంక్షేమే ధ్యేయంగా పనిచేస్తున్న పార్టీ తెలంగాణ జన సమితి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిజేఏస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట శంకర్, టిజేఏస్ ఇబ్రహీంపట్నం మండలం అధ్యక్షులు కంతి రమేష్ , మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి, టిజేఏస్ నాయకులు కాట దశరథ్ రెడ్డి, కంతి లింగారెడ్డి కంతి ప్రశాంత్, గోవర్ధన్ , ఒద్దే మోహన్,బద్దీ రాములు,జిల్లా రాజేందర్, నాగులపేట నరసయ్య, పెద్దరాజ్యం, గజ్జ రమేష్, గజ్జ శేఖర్, కంతి రాకేష్, కల్లెడ స్వామి, కంతి గంగాధర్, కవ్వకాయల వసంత్, పత్తి రెడ్డి శ్రీనివాస్, గట్టు మల్లయ్య, %వీ.ఞ%. సలీం, హన్మాండ్లు, గుమ్మడి నరసయ్య, గడసంద రవి, నాచుపల్లి తిరుపతి, కనక ముత్తయ్య,కనక పోషయ్య,గొర్రె శ్రీనివాస్,సుంకే రాజన్న,తిమ్మని బావయ్య,కనక రాజేశ్వర్, సున్నం పెద్ద ముత్తన్న, నాచుపల్లి తిరుపతి,కనక వెంకటే, తెలంగాణ జన సమితి యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# గుమ్మాపూర్ లో ఇందిరామ్మా ఇండ్ల వెరిఫికేషన్

**కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల మండలం గుమ్మాపూర్ గ్రామంలో ఎంపిడిఒ రామక్రిష్ణ ఇందిరామ్మా ఇండ్ల లబ్ధిదారుల వెరివికేషన్ చేశారు. అర్హులైన లబ్ధిదారుల కు ఇందిరామ్మా ఇండ్లు వస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డ వెంకటేష్ గౌడ్ గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, ఇందురమ్మ కమిటీ సభ్యులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగని శంకర్,కారోబార్ ,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం

**సూర్య,రాయికల్**



మండలంలోని మైతాపూర్ గ్రామంలో ఎల్లమ్మ ఆలయ ఎనిమిదవ వార్షికోత్సవం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అరవన్నంతో నైవేద్యం సమర్పించారు. భక్తులు 50 రూపాయల నోట్లను మాలగా చేసి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిన్న కిష్టయ్య,ఉపాధ్యక్షులు తిరుపతి,ప్రధాన కార్యదర్శి,కోశాధికారి బత్తిని శ్రీనివాస్,సభ్యులు మహేష్,అంజయ్య,రవి,క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పపల్లి గ్రామంలో ముందస్తు బడిబాట

**సూర్య - కథలాపూర్**




మండలంలోని ఇప్పపల్లి గ్రామంలో మంగళవారం ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం ప్రధానోపాధ్యా యుడు పరశురామ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ అర్హులైన పిల్లల వివరాలు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులకు వివరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనా,జమున, సుజన్ ఎ ఎ పి సి చైర్మన్ గండి మమత, సి ఆర్ పి లు కృష్ణ ప్రసాద్, అజయ్, అంగన్వాడీ వర్కర్ రాజమణి , గ్రామ పెద్దలు యాగండ్ల రమేష్ గౌడ్ రవీందర్ రెడ్డి,చిన్నారెడ్డి, హన్మాండ్లు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలు

## - మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోనిగుమ్మాపూర్ లో ఇందిరామ్మ లబ్ధిదారుల సర్వే లో పలువురు లబ్ధిదారుల వద్దకు వెళ్లి మండల అభివృద్ధి అధికారి రామక్రిష్ణ, ఇందిరా మ్మా ఇండ్ల లబ్ధిదారుల సర్వే నిర్వహించారు మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారుల కు ఇందిరామ్మ ఇండ్లు చేరువ అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డ వెంకటేష్ గౌడ్ గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, ఇందురమ్మ కమిటీ సభ్యులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగని శంకర్,కారోబార్,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతులకు కొవ్వొత్తులతో నివాళి

**సూర్య మెట్‌పల్లి**



కాశ్మీర్ పహల్గాం ఉగ్ర దాడి లో మరణించిన మృతులకు ఆల్ హుదా యూత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి మృతుల ఆత్మలకు శాంతి కలగాలని నివాళి అర్పించారు. ఉగ్రవాదులను అంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సదుల్లా (గుళ్ళు), సముద్దీన్,వసీం,జావేద్,ఫిరోజ్, రోహిత్, ఫరీద్,ఫైసల్,షాజెబ్,ఇర్ఫాన్, మజీద్, నోమన్, అబ్దుల్లా, అద్నాన్, అలీం, సమీర్,ఫర్హాన్,ఆశు, రాయన్, ఆసిమ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

**- తూకం ధాన్యాన్ని త్వరగా తరలించాలి - నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**

రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయాలనీ, తూకం వేసిన ధాన్యాన్ని త్వరగా తరలించాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు.. నిజామాబాద్ గ్రామంలో ఆధ్వర్య ంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హమాలీలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. హమాలీలకు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు, మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు, నిర్వహకులకు సూచించారు.

**- చేతి పంపు బోర్ నీటిని రుచి చూసిన విప్, కలెక్టర్**



కోనరావుపేట మండలం మర్తనపేట,రాజన్న గొల్లపల్లె గ్రామాల్లోని పలు చేతి పంపు బోర్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. చేతి పంపులోని నీళ్లను జిల్లా కలెక్టర్,ప్రభుత్వ విప్ స్వయానా తాగి రుచి చూసారు. మిషన్ భగీరథ నీరు సరఫరా పై గ్రామస్తులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**- నూతన మోటార్లు మంజూరు**

కోనరావుపేట మండలంలోని మర్తనపేట కు రెండు మోటర్లు, రాజన్న గొల్లపల్లె కు ఒకటి, మరిమడ్ల కు ఒక మోటర్ ను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు.రాజన్న గోల్లపల్లెలో చేతి పంపులోని నీళ్లను జిల్లా కలెక్టర్,ప్రభుత్వ విప్ స్వయానా తాగి రుచి చూసారు.

**- ఇందిరమ్మ ఇల్లు పరిశీలన**

రాజన్న గొల్లపల్లె లో నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇళ్లు ను జిల్లా కలెక్టర్,ప్రభుత్వ విప్ పరిశీలించారు. లబ్ధిదారురాలు కలకుంట్ల రమణ ను తో మాట్లాడి మా ఇల్లు పూర్తయ్యాక వచ్చి చాయి తగుతనని తెలిపారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, ఆదుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు కృతజ్ఞతలు తెలిపారు. తమ చిరకాల వాంఛ నెరవేర్చడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య,తహశీల్దార్ వరలక్ష్మీ ,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, మార్కెట్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న గౌడ్,నాయిని ప్రభాకర్ రెడ్డి,అజీమ్ పాషా, లింబయ్య, జిల్లా నాయకులు గొట్టే రుక్మిణి, బైరగోని నందు గౌడ్,మాజీ ఎంపిటిసి చారి,నాయకులు బొర్ర రవీందర్, రామచంద్రం గౌడ్, రవి,పాకాల వినయ్ ,కుంట శ్రీనివాస్, వెంకటి,సూర రవి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి పనిచేయనోడు వేదిక దిగిపోవాలి

**- సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కార్యకర్తల డిమాండ్ - పిసిసి మాజీ అధికార ప్రతినిధి ఉమేష్ రావు పై ఆగ్రహం వ్యక్తం చేసిన కార్యకర్తలు**
**- కాంగ్రెస్ పార్టీలో మరోసారి బయటపడ్డ విభేదాలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



కాంగ్రెస్ పార్టీ కోసం పని చేయని ఉమేష్ రావు వేదిక దిగిపోవాలని సిరిసిల్ల విస్తృతస్థాయి సమావేశంలో కార్యకర్తలు డిమాండ్ చేశారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని లహరి ఫంక్షన్ హాల్ లో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాథన్ పెరుమాళ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఉన్న విభేదాలు మరోసారి బయటపడ్డాయి. అంతర్గత ప్రజాస్వామ్యానికి ప్రతీక అయన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ విభేదాలను బయట పెట్టడానికి సిరిసిల్ల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని వేదిక చేసుకున్నారు. ఈ సమావేశంలో సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం లేకుండా పోయిందని,పనిచేసే వారికి పదవులు రావడం లేదని, ఓడిపోయిన వారికే టికెట్ ఇస్తున్నారంటూ పిసిసి మాజీ అధికార ప్రతినిధి చీటీ ఉమేష్ రావు ఆరోపించారు. సీనియర్ కార్యకర్తలను నాయకులను పట్టించుకోవడంలేదని కొత్తగా వచ్చిన వారికి అందరమెక్కిస్తున్నారని అభిప్రాయపడ్డారు. అయితే ఉమేష్ రావు ఆరోపణలపై స్థానిక కాంగ్రెస్ నేతలు, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి వర్గం కార్యకర్తలు ఒక్కసారిగా బగ్గుమన్నారు. వేదిక పైకి దూసుకొచ్చి ఉమేష్ రావు ప్రసంగానికి అడ్డు తగిలారు. ఏ రోజైనా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసావా.. అంటూ నిలదీశారు. మరో అడుగు ముందుకేసి వేదిక పైకి దూసుకొచ్చి ఉమేష్ రావు వేదిక దిగిపోవాలని పట్టుబట్టారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చేసిన పనులు ఏమిటంటూ తీవ్ర పదజా లంతో ప్రశ్నించారు. ఇరు వర్గాల కార్యకర్తలు బాహాబాహీ కి దిగడంతో వేదికపై తీవ్ర గందరగోళం నెలకొంది. సభాధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలుగజేసుకొని కార్యకర్తలను సముదాయించారు. అనంతరం విస్తృత స్థాయి సమావేశం యధావిధిగా కొనసాగింది.

## వేసవిలో అంగన్వాడి పౌష్టికాహార సేవలు.. ప్రీస్కూల్ సేవలు అందుతాయి పిడి లక్ష్మి రాజము

**సూర్య బోయినపల్లి..**



గర్భిణీలకు బాలింతలకు ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు వేసవి సెలవుల్లో సైతం అందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఎండాకాలం నెల రోజుల పాటు గర్భిణీలకు బాలింతలకు ప్రీస్కూల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. దీనిలో భాగంగా 15 రోజులపాటు ఆయాలకు 15 రోజులపాటు టీచర్లకు సెలవులు ప్రకటించారు. అంగన్వాడీ కేంద్రంలో ఒకరు తప్పనిసరిగా ఉండి నెలలో పూర్తి స్థాయి సేవలు అందిస్తారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం కొదురుపాక సెక్టార్, ఎల్లారెడ్డిపేట సెక్టార్ లో టీచర్లకి అవగాహన శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరిగింది. వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేపట్టాల్సిన ప్రత్యేక కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సౌందర్య, సూపర్వైజర్ల శంకరమ్మ , కళావతి, జిల్లా ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ రోజా, టీచర్లు పాల్గొన్నారు.

## "పూలే "సినిమాకు ఎలాంటి కత్తిరింపులు లేకుండా విడుదలకు అనుమతి ఇవ్వాలి

**- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే**
**- ఇండియా ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం**

**సూర్య గంభీరావుపేట**



మహాత్మ జ్యోతిరావు" పూలే " సినిమాకు ఎలాంటి కత్తిరింపులు లేకుండా విడుదలకు సెన్సార్ బోర్డు అనుమతిని ఇవ్వాలని ఇండియా ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావే శంలో అయన మాట్లాడారు. అణిచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే. పూలే విద్య వివక్ష పేదరికం ఆర్థిక అసమానత్వం నిర్మించటానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. కుల మత రహిత సమాజ నిర్మాణానికి ఎనలేని కృషి చేశారని సమాజం విద్య పరంగా ఆర్థికంగా ఎదిగినప్పుడే అభివృద్ధి అవుతుందని ఆశించారని, 1873 సెప్టెంబర్ 24న సత్యశోధన సమాజం ఏర్పాటు చేసి సమానత్వం కోసం అభ్యుదయం కోసం జీవితాంతం నిస్వార్ధంగా ఉద్యమించాలని అన్నారు. రానున్న తరాలు పూలే చరిత్రను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఇప్పటికైనా సెన్సార్ బోర్డు పూలే సినిమాకు ఎలాంటి కత్తిరింపులు లేకుండా విడుదలకు అనుమతి ఇవ్వాలని ఇండియా ప్రజా బంధు పార్టీ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం డిమాండ్ చేశారు.

## శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడిగా డాక్టర్ గౌటే గణేష్ ఎన్నిక

**సూర్య గంభీరావుపేట**



శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడిగా గంబీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ గౌటే గణేష్ ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్ కాచిగూడ శివసేన పార్టీ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ బాతరాజు పాల్గొని నూతన రాష్ట్ర కోర్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా డాక్టర్ గౌట్ గణేష్ తోపాటు అవినీష్ జైస్వాల్ ఆంధ్ర సుదర్శన్ కేశవ్ గుప్తా పూస శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు బాతరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకుడు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ వారికి దిశ నిర్దేశం చేశారు. రాష్ట్ర కార్యవర్గ మెంబర్ డాక్టర్ గౌటే గణేష్ ఎన్నో ఒడిదుడుకులని తట్టుకొని ఈరోజు ఉన్నత స్థాయిలో ఉండడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ గౌటే గణేష్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఇచ్చిన ఇంత పెద్ద బాధ్యత పెట్టినందుకు తూచా తప్పకుండా నిర్వహిస్తానని నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**- సీఐ అనిల్ కుమార్**

**సూర్య మెట్‌పల్లి**



మద్యం సేవించి వాహనాలు నడిపిన, మైనర్లకు వాహనా లు ఇచ్చిన, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పేపర్లు లేకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామని. మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు. పట్టణంలో ప్రధాన కూడళ్లలో బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. వాహనాలు నడుపుతున్న మైనర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో ఎస్సైలు పబ్బా కిరణ్ కుమార్, అనిల్ కుమార్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు

## పొడి చెత్త బయట విక్రయిస్తే చర్యలు

**- మున్సిపల్ కమిషనర్ మోహన్**

**సూర్య మెట్‌పల్లి**



మున్సిపల్ ఆటో కార్మికులు సేకరించిన పొడి చెత్తను పొడి వనరుల సేకరణ కేంద్రానికి తరలించాలని బయట షాప్ లలో విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మోహన్ హెచ్చరించారు. మంగళవారం ఆయన పొడి వనరుల కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట డి ఈ నాగేశ్వరరావు, ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నరేష్, పాల్గొన్నారు

## మాదక ద్రవ్యాల కు యువత దూరంగా ఉండాలి

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రం లో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాల కు,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత ఎంచుకున్న ఉద్యోగాల లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కోరారు. చెడు వ్యసనాల తో కుటుంబాలు రోడ్డున పడుతాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు బోయిని వేణు యాదవ్,గణేష్ ,సతీష్ ,తదితరులు పాల్గొన్నారు.

# పురుమల్ల శ్రీనివాస్‌ని వెంటనే సస్పెండ్ చేయాలి

**- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్**

**సూర్య కరీంనగర్ టౌన్**

28 ఏప్రిల్ సోమవారం రోజున జిల్లా సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ పార్టీ నాయకుల పై చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే సస్పెండ్ చేయాలి అని జిల్లా ఆర్టీఏ మెంబెర్ పడాల రాహుల్ డిమాండ్ చేశారు.కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో గతంలో కూడా కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ,కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు గార్ల పై మరియు జిల్లా నాయకుల అనుచితంగా వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు , పార్టీ భవిష్యత్ లేదు అని కార్యకర్తలను అధైర్య పడేలా చేస్తున్నారని,పార్టీ కి వ్యతిరేకంగా



మాట్లాడే వ్యక్తులను పార్టీ నుండి సస్పెండ్ చేసి కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులకి అండగా ఉండాలి అని అన్నారు.పార్టీ లో సమస్యలు ఉంటే నాలుగు గోడల మధ్యలోనే చర్చించాలి కానీ, కాదని బహిరంగాగ మీడియా ముందు పార్టీకి నష్టం కల్గజేశాల ఎవరైనా మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తప్పవు అని ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారు హెచ్చరించిన సంగతిని పడాల రాహుల్ గుర్తు చేసారు.పార్టీ కోసం సంవత్సరాలు గా పనిచేసిన పార్టీ లో ఉంటూ కాంగ్రెస్ కోసం పని చేసిన వారికి తగిన గుర్తింపు పార్టీ ఇస్తుంది అని తెలియజేశారు , గతంలో , ఇటీవల జరిగిన మీటింగ్ లో పురుమల్ల శ్రీనివాస్ జిల్లా నాయకులను విమర్శిస్తూ వాక్యాలు చేశారు అసలు ఉమ్మడి జిల్లా నుండి మంత్రులుగా ఉన్న శ్రీధర్ బాబునా, లేక పొన్నం ప్రభాకర్ నా లేక ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ నా , ఎవరు పై ని అక్కసు అని ప్రశ్నించారు, కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ కాంగ్రెస్ నాయకుల మీద ఆరోపణలు చేయడం సహించబోము అని హెచ్చరించారు, దీని వల్ల పార్టీ లో ఉన్న కార్యకర్తలలో ఆందోళనలో పడే ప్రమాదం ఉంది అని అన్నారు.ఇలాంటి అబద్ధపు ప్రచారం లు చేస్తూ నాయకుల పై బురద జల్లడం చేస్తున్న పురుమల్ల శ్రీనివాస్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ , రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ని కలిసి త్వరలోనే కోరుతామన్నారు.

# కేబుల్ బ్రిడ్జ్ ఇబ్బందుల గురించి ముఖ్యమంత్రికి లేఖ రాసిన మాజీ మేయర్ సునీల్ రావు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగరంలో 2023వ సంవత్సరంలో ప్రారంభించిన కేబుల్ బ్రిడ్జి యొక్క పరిస్థితి చాలాదయనీయంగా ఉందని మాజీ మేయర్ సునీల్ రావు ముఖ్యమంత్రికి లేఖ రాశారు.లేఖలో ఆయన ప్రస్తావిస్తూ దాదాపు 194 కోట్ల రూపాయల వ్యయంతో ఆర్ బీ డిపార్ట్మెంట్ వాళ్లు నిర్మించిన కేబుల్‌బ్రిడ్జి ఇప్పుడు వాహనాలు గాని పాదచారులు గాని వెళ్ళలేకుండా చాలా శిధిలమైన పరిస్థితికి చేరినటువంటివిషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను.. కేబుల్ బ్రిడ్జి పైన రెండుసార్లు రొడ్డును వేయడం జరిగింది ఇలారెండుసార్లు రోడ్డు వేసినా కూడా రోడ్డు పైన ఉన్న తారు పెచ్చులుగా ఊడి తారు మొత్తం తొలగించడం జరిగింది.ఈరోజు వాహనాలు అటుగా వెళ్లాలంటే వాహరదారులకు అనేక రకమైన తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సివ స్తుంది. అదేవిధంగా కేబుల్ నుంచి పైన ఆరున్నర కోట్ల రూపాయల వ్యయంతో డైనమిక్ లైటింగ్ వ్యవస్థఏర్పాటు చేయడం జరిగింది. రాత్రిపూట వెలగాల్సిన డైనమిక్ లైటింగ్ వెలగక పూర్తి కళావిహీనంగా మారింది.అదేవిధంగా బ్రిడ్జి



పైన ఏర్పాటుచేసిన స్ట్రీట్ లైటింగ్ స్తంభాలు విరిగిపోయి లైటింగ్ వ్యవస్థ లేక ఆ ప్రాంతంమొత్తం చీకటి, దుర్గంధం తో నిండి ఎవరైనా పాదచారులు ఆప్రాంతం గుండా వెళ్లాలంటే భయపడే పరిస్థితికివచ్చిందంటే దానికి కారణం అయినటువంటి ఆర్ %డ% బీ శాఖా అధికారుల పైన తగిన చర్యలు తీసుకోవాలి. బ్రిడ్జ్‌నిర్మాణం చేసిన నిర్మాణ సంస్థ యొక్క ఎమైన గ్యారెంటీస్ ఉంటే వాటిలో వెంటనే వాటిని నిలుపుదల చెయ్యాలి.డైనమిక్ లైటింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్ పైన తగు చర్యలు తీసుకొని వెంటనే ఆ డైనమిక్ లైటింగ్‌వ్యవస్థ మరియు స్ట్రీట్ లైట్ వ్యవస్థ పనిచేసే విధంగా చర్యలు తీసుకుని అదే విధంగా నాసిరకమైన రోడ్డు నువేసిన కాంట్రాక్టర్ పైన తగు చర్యలు తీసుకొని తిరిగి రోడ్డు ను పునరుద్ధరించి ఏదైతే ప్రజాధనం దాదాపు 200వందల కోట్ల రూపాయ లు వెచ్చించి నిర్మించినటువంటి కేబుల్ బ్రిడ్జ్ ఈరోజు అలంకరణ ప్రాయంగా మారిపోవ డంవలన నగర ప్రజలు విస్తరపోతు న్నారు ఇంత ఘోరంగా ప్రజాధనం దుర్వినియోగం అవుతా ఉంటేఎవ్వరు కూడా చర్యలు తీసుకోకపోవడం వల్ల కూడా నగర ప్రజలు ప్రశ్నిస్తున్నారు.కాబట్టి వెంటనే ఈ విషయంపై స్పందించి కేబుల్ బ్రిడ్జి పైన రోడ్డును పునరుద్ధరించి యధావిధిగా రాకపోకలు సాగి ప్రజలకు పూర్తిగా అందుబాటు లో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. దాదాపు 6 కోట్ల 50 లక్షలవ్యయంతో ఏర్పాటు చేసిన డైనమిక్ లైటింగ్ ను మరియు స్ట్రీట్ లైట్ వ్యవస్థ ను పునరుద్ధరించవలసిందిగా నగర ప్రజల పక్షాన నేను మీకు మనవి చేయుచున్నాను అని లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖ కాపీని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు పంపినారు.

# ఉద్యోగుల సంక్షేమంపై పూర్తి దృష్టి సారిస్తాం

**-ప్రాతినిధ్య సంఘంతో ఏరియా స్థాయి స్ట్రక్చర్ సమావేశం -జీఎం లు నరేంద్ర,కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉద్యోగుల సంక్షేమంపై ప్రతినిత్యం దృష్టి సారిస్తామని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఏ.పి.ఏ జీ.ఎం కొలిపాక నాగేశ్వరరావులు అన్నారు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్టీయూసీ) ప్రతినిధులతో మంగళవారం సెంటినరీ కాలనీ జీఎం కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు సమస్యలపై, అంశాలపై ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో ఆర్జీ-3 ఏరియాలోని ఉపరితల గనులలో పనిచేస్తున్న డంపర్లు, షావల్స్ లలోని ఎ.సి లన్ని పనిచేసే విధంగా చూడడం, ఓ.సి.పి-1 సి.హెచ్.పి. వే బ్రిడ్జి నుండి డిజియం కార్యాలయం వరకు వెళ్లే దారి వరకు గోడను నిర్మించడం, ఆర్జీ-3




ఏరియాలో శిక్షణనిచ్చి వివిధ పనులకు పంపిస్తున్న మహిళా ఉద్యోగులకు యాక్టింగ్ మస్టర్లు ఇవ్వడం, ఓసిపి-2 లోని సైజర్-2 ఎడమ ప్రక్కన సైడ్ ర్యాంప్ పనిచేసేలా చూడటం, ఓసిపి-2 సైజర్ -1, సైజర్-2 ఆపరేటర్ క్యాబిన్ గ్లాస్ క్లీనింగ్ కొరకు వాక్ వే తయారు చేయడం, సెంటినరీ కాలనీలోని పై క్వార్టర్స్ కు రూఫ్ లీకేజీలను అరికట్టి, ప్రతి క్వార్టర్ కు ఎర్త్ ను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరుగకుండా చూడలని కోరారు. ఓసిపి-1లో షావల్స్ , గ్రేడర్స్, లోడర్, వాటర్ ట్యాంకర్స్, ఎస్కార్ట్స్ కొత్తవి కొనుగోలు చేయడం, సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియం ముందు ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహాన్ని పైకి లేపి గ్రౌండ్ మొత్తం మట్టితో నింపి డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం, అడ్రియాల గని సర్ఫేస్, క్వారీ సర్ఫేస్ లలో స్ప్రింక్లర్లు ఏర్పాటు చేయడం, అడ్రియాల గని ఆవరణలో ఉన్న మరుగుదొడ్లకు అదనంగా 15 మరుగుదొడ్లను నిర్మించడం లాంటి పది అంశాలపై చర్చించారు. అదేవిధం గా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు ఎల్లంకి.రామారావు, సాయికృష్ణ, ఎస్కోటుజియంలు బండి సత్య నారాయణ, బి.వి.సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు చిట్టా.వెంకటరమణ, జంగేటి. రాజశేఖర్, విభాగాధిపతులు కాలేపు.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, కాశీ విశ్వేశ్వర రావు, అధికారులు ఉదయ భాస్కర్, మతీన్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



# వేసవి పాఠశాలల్ని విజయవంతం చేయాలి

**- శ్రీరాంపూర్, ఓదెల ఎంఈఓలు మహేష్, రమేష్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డీఈఓ పర్యవేక్షణలో మునుపెన్నడూ లేనివిధంగా మే1న ప్రతిష్టాత్మకంగా ప్రారంభంకానున్న వేసవి పాఠశాలల్ని వాలంటీర్లు విజయవంతం చేయాలని శ్రీరాంపూర్, ఓదెల మండలాల విద్యాధికారులు (ఎంఈఓలు) సిరిమల్ల మహేష్, యర్రా రమేష్ లు కోరారు. ఏ రంగంలోనైనా అంకిత భావంతో పని చేస్తే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని వారు సూచించారు. మంగళవారం శ్రీరాంపూర్ జడ్పీ హైస్కూల్లో వేసవి బడుల ఒక రోజు శిక్షణా కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వాలంటీర్ల సౌకర్యార్థం శ్రీరాంపూర్, ఓదెల మండలాల వేసవి బడుల వాలంటీర్లకు శ్రీరాంపూర్ జడ్పీ హైస్కూల్లో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎంఈఓలు మహేష్, రమేష్ లు మాట్లాడుతూ తాము నేర్చుకున్న విద్యను ఇతరులకు అందించడంలో అంతులేని అనుభూతి మిగులుతుందని, వారికి సమాజంలో గౌరవ భావం పెంపొందుతుందన్నారు. వాలంటీర్లుగా పని చేసిన వారికి గౌరవ వేతనం ఉంటుందని, జూన్ 10వ తేదీ తర్వాత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేస్తారని వారు తెలిపారు. శ్రీరాంపూర్ ఓదెల, మండలాల్లో వేసవి పాఠశాలలు ఏర్పాటు చేసిన గ్రామాల్లోని పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని వేసవి బడులకు పంపించాలని, విజ్ఞానంతో పాటు వారి మానసిక వికాసానికి ఇది ఎంతో దోహదపడుతుందని మహేష్, రమేష్ లు కోరారు. అనంతరం జిల్లా రిసోర్స్ పర్సన్ సంధి సంపత్ రెడ్డి, టీంలీడర్ సమీద్ మాట్లాడుతూ వాలంటీర్లు గణితం, భాషాంశాలతో పాటు ఆటలు, కళల పట్ల పిల్లలు ఆకర్షితులు అయ్యే విధంగా వారిని ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓలు మహేష్, రమేష్, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు నరెడ్ల సునీత, డి.సత్యలక్మి, శ్రీనివాసరెడ్డి, సాంబయ్య, లక్మి నారాయణ, ఊషన్నపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, సీఆర్పీలు కుర్మ చందర్, ఉయ్యాల వీరయ్యగౌడ్, కుంట కుమారస్వామి, చంద్రకళ, తిరుపతి, ఓంకార్, రాజేందర్, రజిత, ఓదెల, శ్రీరాంపూర్ మండలాల వాలంటీర్లు, పలువురు పాల్గొన్నారు.



# జే.ఎన్.టీ.యూలో జస్ట్ ట్రాన్సిషన్‌పై కమ్యూనిటీ వర్క్‌షాప్

**సూర్య, సెంటినరీ కాలనీ**

బొగ్గు రంగంలో లోతైన వేరులు గల పెద్దపల్లి ప్రాంతీయ సమాజాలు తరతరాలుగా తమ కష్టపడి చేసిన శ్రమతో ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థకు బలాన్ని చేకూర్చాయి. ప్రపంచం క్లీన్ ఎనర్జీ, నూతన పరిశ్రమల వైపు మారుతున్న సందర్భంలో, బొగ్గుపై ఆధారపడిన కుటుంబాలు వెనుక పడిపోకుండా చూసుకోవడం అత్యంత అవసరం. ఈ దిశగా,ల్ జస్ట్ ట్రాన్సిషన్ పై కమ్యూనిటీ వర్క్‌షాప్ సెంటినరి కాలనీ లోని మంథని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించబడింది. ఢిల్లీకి చెందిన ప్రజా విధాన సంస్థ స్వనితి ఇనిషియేటివ్,కామన్స్ కలెక్టివ్ సంయుక్తంగా ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించాయి. ఈ కార్యక్రమం బొగ్గు తర్వాత జీవనోపాధి అవకాశాలపై స్థానిక సమాజాలను చర్చలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా సాగింది. స్వనితి ఇనిషియేటివ్‌కు చెందిన శ్రీరామ్ కోలసాని, సాయి చంద్ర ఆర్థిక వైవిధ్యీకరణ,స్థిరమైన జీవనోపాధి అవకాశాలపై చేసిన అధ్యయనానికి సంబంధించిన ముఖ్య అంశాలను ప్రజలతో పంచుకున్నారు. కామన్స్ కలెక్టివ్ నుండి రాజశేఖర్, అభినవ చురుకైన మద్దతుతో, జేఎన్‌టీయూహెచ్ మంథని ప్రిన్సిపాల్ డా. విష్ణు వర్ధన్ అద్భుతంగా ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.ఈ వర్క్‌షాప్ ద్వారా గ్రామ సర్పంచ్‌లు, స్థానిక నాయకులు మరియు సమాజ సభ్యులు పాల్గొని సవాళు ్ళ, అవకాశాలు,నూతన నైపుణ్యాల అవసరాలపై ఆలోచనలు పంచుకున్నారు. ఈ చర్చలు ఒక న్యాయమైన మరియు సమగ్ర భవిష్యత్తును రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మార్పును ఎదుర్కొంటున్న బొగ్గుపై ఆధారపడిన సమాజాలను శక్తివంతం చేయడానికి ఇది ఒక ముఖ్యమైన ముందడుగు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోశం, కల్వచర్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఐటీ శాఖ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, యువ నాయకులు దుద్దిళ్ల శ్రీను బాబు ల ఆదేశాల మేరకు జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ కార్యక్రమం రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా కల్వచర్ల మెయిన్ రోడ్డు నుండి కురుమపల్లె మీదుగా లొంకకేసారం వరకు కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ




కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. మహాత్మా గాంధీ, డా.బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి పూలే వంటి మహానుభావుల చరిత్ర, వారి ఆశయాలు, సిద్ధాంతాలు వారు సాధించిన విజయాలను గుర్తు చేశారు. ఉమ్మడి కల్వచర్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక సారయ్య, వీరగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించి కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, ఉమ్మడి కమాన్పూర్ మండలం మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీలు ఆరెల్లి దేవక్క కొమురయ్య, కొరుకొప్పుల నీరజా తులసీరామ్ గౌడ్, రామగిరి మండల ఓబిసి అధ్యక్షులు బండారు సదానందం, కిసాన్ సెల్ అధ్యక్షుడు ముచ్చకుర్తి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు కొప్పుల గణపతి, కొట్టె సందీప్, మాజీ సర్పంచులు దేవ రామస్వామి, కాటం సత్యం, మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, నాయకులు పెద్ది సమ్మయ్య, మట్ట రాజ్ కుమార్, పుల్లెల కొమురయ్యలతోపాటు ఉమ్మడి కల్వచర్ల కాంగ్రెస్ నాయకులు వేముల వెంకటేశ్వర్లు, నాంసాని సందీప్ యాదవ్, చొప్పరి రాజయ్య, రొడ్డ భద్రయ్య, రొడ్డ సంపత్, రేండ్ల కృష్ణమూర్తి, ఆసం రాజు, మేకల మారుతి, బోయిన కొమురయ్య, రాజయ్య, బూడిద రాజేందర్, ఇరుగురాల రమేష్, కొట్టె నాగరాజు, బండి సంపత్, టి. కే.స్వామి, గొట్టెముక్కుల మల్లేష్, దాసరి మనోజ్, ఆర్ల శ్రావణ్, పడాల ప్రసాద్, సూరం లక్ష్మీనారాయణ, గెల్లు పర్వతాలు, మిట్టపల్లి మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వ్యాప్తంగా 14 డిమాండ్లతో కాంటాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి వ్యాప్తంగా 14 డిమాండ్లతో కాంటాక్ట్ కార్మిక సంఘల జె.ఏ.సి ఆధ్వర్యంలో అన్ని ఏరియాలలో భారీ ధర్నాలు జరిగాయి. సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ హెచ్ ఎం ఎస్, ఐ ఎఫ్ టి యు, టి.ఎన్.టి.యు.సి, టి.యు.సి.ఐ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం సెంటినరీ కాలనీలోని ఆర్జీ-3 జీఎం కార్యాలయం ఎదురుగా కాంట్రాక్టు కార్మికులు భారీ ధర్నా నిర్వహించారు. సింగరేణిలో అన్ని విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని, సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులందరికి చెల్లించాల్సిన హై పవర్ కమిటీ వేతనాల బాకాయిలను 2013 నుంచి చెల్లించాలని, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనాన్ని సింగరేణి సంస్థలో అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు వర్తింపజేయాలని, సింగరేణి ఓబీ డ్రైవర్లను ఆపరేటర్లుగా గుర్తించి సమాన వేతనాలు చెల్లించాలని, సింగరేణి అన్ని విభాగాలలో 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని




సింగరేణి వార్షిక లాభాల నుండి పర్మినెంట్ కార్మికులకు ఇస్తున్న బోనస్ సగం వాటాను కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాలని సింగరేణి ప్రవేట్ సెక్యూరిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని,సింగరేణి వ్యాప్తంగా ఖాళీగా ఉన్న క్వార్టర్ లను కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జాతీయ పండుగ మాస్టర్లను అమలు చేయాలని,సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి హస్పిటల్లో కార్మికుల కుటుంబాలకు ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలి, లేదా ఈ.ఎస్.ఐ సౌకర్యం అమలు చేయాలని, సింగరేణి హస్పిటల్ లో తొలగించిన స్టాఫ్ నర్సులను వార్డ్ బాయి లను మళ్ళీ విధుల్లోకి తీసుకోవాలని, ప్రవేట్ సెక్యూరిటీ గార్డులకు సింగరేణి వ్యాప్తంగా ఓకే రకమైన యూనిఫామ్ ఉండాలి, యజమాన్యం ఉచితంగా యూనిఫామ్స్ ఇవ్వాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికి సి.యం.పి.ఎఫ్ చిట్టీలు ఇవ్వాలి లేదా తక్షణం ఆన్లైన్ చేయాలని,నేటికి సి.యం.పి.ఎఫ్ అమలు కాని విభాగాలు సులబ్, నర్సరీ కార్మికులకు తక్షణం సి.యం.పి.ఎఫ్, బోనస్, జి.వో ప్రకారం వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టీ.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, హెచ్.ఎం.ఎస్ బ్రాంచి సెక్రటరీ కొమ్ము.మధునయ్య, టీ.ఎన్.టీ.యూ.సి కార్యదర్శి సంగెం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన ముదిరాజ్ కులస్తులు

## - పెద్దమ్మ గుడికి 31 లక్షలు మంజూరు

**సూర్య, రామడుగు**

రామడుగు మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణానికి ప్రభుత్వం 31 లక్షల నిధులను కేటాయించింది. ఈ నిధులను కేటాయించినందుకు గాను చొప్పదండిఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను రామడుగు ముదిరాజ్ కులస్తులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా పునర్నిర్మాణానికి నోచుకోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నూతనంగా నిర్మించుకోవడానికి ప్రత్యేక చొరవ చూపి నిధులు కేటాయించినందుకు. శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపాలరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి అధ్యక్షులు జిట్టవేణి రాజు సదరు పెద్దమనిషి జిట్టవేణి రమేష్ వైస్ చైర్మన్ నీలం రవి డైరెక్టర్లు పెద్దమనుషులు ఉత్తం రాయమల్లు సామంతుల తిరుపతిరాగం రాజయ్య మామిడి సుదర్శన్ రాగం వెంకటి జిట్టవేణి అంజిబాబు పెసరి రాజమౌళి సామంతుల తిరుపతి రాగం లచ్చయ్య ఈగ రాజేశం రాగం సంపత్ చిలువేరి కనకయ్య ఉప్పరి మహేష్ నీలం లక్ష్మణ్ బొమ్మరవేని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఐకమత్యంతో ఉన్నప్పుడే సంఘాలు బలోపేతం

## - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో అల్లిపూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సొసైటీ మంచి లాభాలు ఆర్జించాలని,సొసైటీ తో రైతులకు మేలు జరగాలని అన్నారు.వరి ధాన్యం కాకుండా అన్ని పంటలు,అన్ని రంగాల్లో సొసైటీ రాణించాలని ఆయన అన్నారు.నాబార్డ్ సహకారం తో నిధులు కూడా పొంది అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.రాజకీయాలకు అతీతంగా రైతులు ఐక్యం గా ఉన్నపుడు మాత్రమే సొసైటీ లు ముందుకు వెళతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోర హనుమన్లు,కోల శ్రీనివాస్,సొసైటీ అధ్యక్షులు అతినేని శంకర్,డైరెక్టర్ లు రాజన్న,శంకర్,రాజలింగం,దేవేందర్ రావు, ముకీద్,జాన గోపి,తిరుపతి గౌడ్,రత్నాకర్ రావు, సత్తయ్య, శ్రీనివాస్, కొండల్ రెడ్డి,ఆదిరెడ్డి,ఇజాజ్ ,జహంగీర్ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జేఎన్టీయూ కళాశాలలో ప్రశాంతంగా ఏప్ సెట్ పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ఎప్ సెట్ పరీక్ష మంథని జే.ఎన్.టి.యూ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ప్రారంభమైనాయి. మొదటి రోజున అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు ఆన్ లైన్ పద్ధతిలో రెండు పూటల జరిగాయి. ఉదయం జరిగిన పరీక్షలో 100 మందికి 95 మంది హాజరు కాగా, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 92 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ డా. బులుసు.విష్ణువర్ధన్ తెలిపారు. ప్రొఫెసర్ చెరుకు శ్రీధర్ రెడ్డి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలకునిగా వచ్చి పరిశీలించారు. రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

# పరమర్శ

**సూర్య, కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా చొప్పదండి నియోజకవర్గం కన్వీనర్ మొగిలి పాలెం రమేష్ తండ్రి మొగిలిపాలెం కనకయ్య గత వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం పై నుండి కింద పడి కాలు ఎముక విరగగా శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి రాగా మంగళవారం వారిని చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ పరామర్శించారు. అనంతరం ప్రమాదం జరిగిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.వారి వెంట బి ఆర్ ఎస్ నాయకులు పులి వెంకటేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మే 1 నుండి 31 వరకు సమ్మర్ క్రీడలు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలోని మినీ స్టేడియంలో అన్నీ క్రీడాసంఘాల అధ్వర్యంలో మే1 నుండి 31 వరకు వాలీబాల్,ఖోఖో,హ్యాండ్ బాల్ సమ్మర్ క్యాంప్ నిర్వహించటం జరుగుతుందని %తీవ్ఱతీవ్వ% పీఈటీ లు గంగాధర్,లక్ష్మినారాయణ తెలిపారు. వేసవికాలంలో క్యాంప్ క్రీడల్లో పాల్గోనేవారు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.అన్నీ క్రీడల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్రీడలకు ఉచితంగా కోచింగ్ అందిస్తామని తెలిపారు..

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కురుమ సంఘం

**సూర్య గంగాధర**

గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన ఒగ్గరి ప్రశాంత్ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మరణించగా మంగళవారం రోజున యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో 50వేల రూపాయలను కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం ఆర్థిక సహాయం అందచిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎగ్గే మల్లేశం 10వేలు, క్యామ మల్లేశం 5 వేలు బాధిత కుటుంబ సభ్యులు ఒగ్గరి ఉమ, పిల్లలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఒగ్గు బీర్ల కళాకారుల సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి డాక్టర్ ఒగ్గు రవి,కార్యదర్శి ఒగ్గు మధు ,ప్రచార కార్యదర్శి ఈర్ల మహిపాల్ ,సలహాదారులు సాయిల్ల మల్లేశం, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఒగ్గరి రాజు,,ప్రధాన కార్యదర్శి పుల్ల కనకయ్య, ,ఒగ్గరి శ్రీనివాస్తె,తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అనారోగ్య సమస్యలతో వ్యక్తి ఆత్మ హత్య

**సూర్య - కథలాపూర్**

అనారోగ్య సమస్యలతో బైకం గంగారాం 60 అనే వ్యక్తి చెట్టుకు బుధవారం ఉరి వేసుకొని మృతి చెందినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు . మండలంలోని తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన మృతుడు గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడేవారని, జీవితంపై విరక్తి చెంది తన పొలం వద్ద చెట్టుకు ఉరేసుకొని చనిపోయినట్టు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవానికి పంచనామా నిమిత్తం కోరుట్ల ప్రభుత్వ హాస్పిటల్ తరలించినట్లు తెలిపారు.